www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545


సంపుటి - 3 సంచిక -152 సోమవారం 1 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



# కాళేశ్వరంపై రగడ

## : అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వాకౌట్




జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసిన బీఆర్ఎస్

మాట్లాడే అవకాశం ఇవ్వలేదంటూ సభ నుంచి వాకౌట్

బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి ఫైర్

నివేదిక ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణ



# ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం



సరిహద్దులో శాంతి, సుస్థిరతనెలకొన్నాయి

: జిన్‌పింగ్‌తో మోడీ గంటకు పైగా భేటీ

శాంతి, అభివృద్ధికి దోహదం : ఎస్‌సీఓ సమావేశంలో జిన్‌పింగ్

తియాంజిన్ **ప్రజావినికిడి:**
పరస్పర విశ్వాసం, గౌరవం ఆధారంగా చైనాతో సంబంధాలను పెంచుకునేందుకు భారత్ కృతనిశ్చయంతో ఉన్నదని ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) నేతల సదస్సుకు ముందు ఆయన ఆదివారం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. కజన్‌లో గత సంవత్సరం జరిగిన సమావేశంలో ఫలప్రదమైన చర్చలు జరిపామని, ద్వైపాక్షిక సంబంధాలకు అవి సానుకూల దిశను అందించాయని జిన్‌పింగ్‌కు తెలిపారు. మోడీ అభిప్రాయంతో జిన్‌పింగ్ ఏకీభవించారు. 'గత సంవత్సరం కజన్‌లో విజయవంతంగా జరిగిన సమావేశం కారణంగా భారత్-చైనా సంబంధాలు పున్ణప్రారంభమయ్యాయి. మిగతాది 2లో...

## మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం



ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి ప్రత్యేక ఆహ్వానం

విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని పిలుపు

ఆహ్వాన లేఖను పంపిన ఆస్ట్రేలియన్ హైకమిషన్

**ఆగస్టు 31 (రిపబ్లిక్ న్యూస్):**
ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం దక్కింది. విద్యారంగంలో సంస్కరణల ద్వారా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు మంత్రి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆస్ట్రేలియా ప్రభుత్వం నుంచి మంత్రికి ప్రత్యేక ఆహ్వానం అందింది. ప్రతిష్టాత్మక స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో పాల్గొనాలని మంత్రి లోకేశ్కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ఆహ్వాన లేఖను పంపారు. మిగతాది 2లో...

# ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు.

## . తెనాలిలో స్వయంగా అందించిన మంత్రి నాదెండ్ల

రాష్ట్రవ్యాప్తంగా 1.46 కోట్ల కుటుంబాలకు కొత్త కార్డుల పంపిణీ లక్ష్యం

సెప్టెంబర్ 15లోగా ఇంటింటికీ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్న మంత్రి నాదెండ్ల

క్యూఆర్ కోడ్, పోర్టబులిటీ సౌకర్యాలతో ఆధునిక సాంకేతికతతో కార్డులు

ఏడాదికి మూడు ఉచిత సిలిండర్ల హామీని అమలు చేస్తున్నామని వెల్లడి



తెనాలి **ఆగస్టు 31ప్రజావినికిడి**
ఆంధ్రప్రదేశ్‌లో ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేసింది. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 1.46 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని నందివెలుగు గ్రామంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌తో కలిసి ఈ కార్యక్రమాన్ని ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి మంత్రులు స్మార్ట్ కార్డులను అందజేశారు. మిగతాది 2లో...

## జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఫోన్... నో చెప్పిన జగన్



ఉపరాష్ట్రపతి ఎన్నికలు

మద్దతు కోరిన విపక్ష అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి

ఎన్డీయే నాయకులకు ముందే మాట ఇచ్చేశానన్న జగన్

2లో.



## ఏపీ ఇంటర్ పరీక్షల విధానంలో భారీ మార్పులు..

### నెల ముందుగానే షెడ్యూల్

2లో.

సీబీఎస్ఈ విధానానికి అనుగుణంగా షెడ్యూల్‌లో మార్పు

రోజుకు ఒకే సబ్జెక్టు పరీక్ష.. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించే యోచన

మొదట సైన్స్ సబ్జెక్టులు, చివర్లో భాషా, ఆర్ట్స్ పరీక్షల నిర్వహణ

ప్రథమ సంవత్సరంలో పూర్తిగా ఎన్‌సీఈఆర్టీ సిలబస్ అమలు



# బీసీ బిల్లుకు ఆమోదం

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదం

గత బీఆర్ఎస్ ప్రభుత్వ చట్టాలే అడ్డంకిగా మారాయన్న సీఎం రేవంత్

కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలు

రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న మార్చి నాటి బిల్లుల ప్రస్తావన

రాబోయే ఎన్నికల్లో 42% కోటా అమలు చేస్తామని ప్రభుత్వ హామీ

2లో.

# చైనాతో స్నేహమా?..

## మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ ఫైర్

టియాంజిన్‌లో ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీ

చైనా పట్ల కేంద్రం మెతక వైఖరి అవలంబిస్తోందని కాంగ్రెస్ ఆగ్రహం

గల్వాన్ వీరుల త్యాగాలను ప్రభుత్వం విస్మరించిందని జైరాం రమేశ్ విమర్శ



**ఆగస్టు 31ప్రజావినికిడి**
ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ఆదివారం టియాంజిన్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిగిన నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. మిగతాది 2లో...

# ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)
రెండు దేశాల మధ్య అభిప్రాయాల మార్పిడి, సహకారం కొనసాగుతున్నాయి' అని ఆయన చెప్పారు. గత సంవత్సరం అక్టోబర్ 23న కజన్‌లో జరిగిన బ్రిక్స్ నేతల సదస్సు సందర్భంగా ఇరువురు నాయకులు భేటీ అయిన విషయం తెలిసిందే. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ మధ్య గత సంవత్సరం డిసెంబరులో జరిగిన సమావేశాన్ని మోడీ ప్రస్తావించారు. సరిహద్దు నిర్వహణపై రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధులు ఒక ఒప్పందానికి వచ్చారని చెప్పారు. సరిహద్దులో నిస్సైనికీకరణ జరిగిన తర్వాత ఇప్పుడు శాంతి, సుస్థిరత నెలకొన్నదని తెలిపారు. ద్వైపాక్షిక సంబంధాలను స్థిరంగా ఉంచేందుకు తీసుకున్న రెండు ముఖ్యమైన చర్యలను మోడీ వివరించారు. 'కైలాస్ మానస సరోవర్ యాత్ర తిరిగి ప్రారంభమైంది. రెండు దేశాల మధ్య నేరుగా విమాన సర్వీసులు కూడా నడుస్తున్నాయి' అని అన్నారు. విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించడంపై ఆయన ప్రకటన చేయడం ఇదే మొదటిసారి.

'మన సహకారం రెండు దేశాలకూ చెందిన 2.8 బిలియన్ల ప్రజల ప్రయోజనాలతో ముడిపడి ఉంది. మానవాళి సంక్షేమానికి కూడా ఇది దోహదపడుతుంది. ద్వైపాక్షిక సంబంధాలను ముందుకు తీసుకుపోవడానికి మేము కట్టుబడి ఉన్నాం' అని ప్రధాని చెప్పారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి, చైనా విదేశాంగ మంత్రి వాంగ్ ఈ కూడా చర్చల్లో భాగస్వాములయ్యారు. ఉగ్రవాదం ప్రపంచ దేశాలకు ముప్పుగా పరిణమించిందని, దానిపై కలసికట్టుగా పోరాడాలని మోడీ సూచించారు. సమావేశం వివరాలను సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మోడీ తెలియజేశారు. సరిహద్దులో శాంతి, ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేందుకు రెండు దేశాలు అంగీకరించాయని చెప్పారు. ద్వైపాక్షిక, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై అవగాహనను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నదని ఇరువురు నేతలు అభిప్రాయపడ్డారని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వచ్చే సంవత్సరం భారత్‌లో జరిగే బ్రిక్స్ సదస్సుకు హాజరు కావాల్సిందిగా జిన్‌పింగ్‌ను మోడీ ఆహ్వానించారు.

శత్రువులుగా, ముప్పుగా చూసుకోవద్దు : జిన్‌పింగ్

'చైనా, భారత్ దేశాలు ప్రాచీన తూర్పు నాగరికతలు. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు. గ్లోబల్ సౌత్‌తో ముఖ్యమైన సభ్యులు. రెండు దేశాల ప్రజలకు ప్రయోజనం కలిగించడం, వర్ధమాన దేశాల మధ్య ఐక్యతను, పునరుజ్జీవనాన్ని పెంచడం, మానవ సమాజ అభివృద్ధిని ముందుకు నడిపించడం వంటి ముఖ్యమైన బాధ్యతలను అవి నిర్వర్తిస్తున్నాయి. మంచి ఇరుగు పొరుగు స్నేహితులుగా, భాగస్వాములుగా పరస్పర విజయాలు సాధిస్తున్నాయి. డ్రాగాన్, ఏనుగుల నృత్యం మాత్రమే భారత్, చైనాలకు సరైన ఎంపిక' అని జిన్‌పింగ్ తెలిపారు.

భారత్, చైనా సంబంధాలకు ఈ ఏడాది 75వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నాము. ఇరు పక్షాలు ద్వైపాక్షిక సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక కోణం నుంచి చూడాల్సి ఉంటుంది. తియాంజిన్ సదస్సు ద్వారా ఈ సంబంధాలు మరింత బలోపేతమవుతాయి. ద్వైపాక్షిక సంబంధాలలో సుస్థిర, ఆరోగ్యకరమైన అభివృద్ధి జరుగుతు ంది. ముందుగా రెండు దేశాలువ్యూహాత్మక సంప్రదింపులను బలోపేతం చేయాలి. పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవాలి. శత్రువులుగా, ముప్పుగా చూడకుండా రెండు దేశాలు భాగస్వాములుగా మెలగినంత కాలం ద్వైపాక్షిక సంబంధాలు సుసంపన్నం అవుతాయి. పరస్పర ప్రయోజనాల కోసం సహకారాన్ని విస్తరించుకోవాలి. ఒకరి ఆందోళనలను మరొకరు అర్థం చేసుకుంటూ శాంతియుత సహజీవనానికి బాటలు వేయాలి. సరిహద్దు ప్రాంతాలలో శాంతి, సుస్థిరత కోసం కలసికట్టుగా కృషి చేయాలి. సరిహద్దు వివాదం భారత్-చైనా సంబంధాలను దెబ్బతీసేలా ఉండకూడదు' అని జిన్‌పింగ్ తెలిపినట్లు చైనా విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మోడీ, జిన్‌పింగ్ ఆదివారం మధ్యాహ్నం ఒక గంటకు పైగా సమావేశమయ్యారు. వాస్తవానికి 40 నిమిషాల పాటు మాత్రమే సమావేశం జరగాల్సి ఉండగా దానిని పొడిగించారు.

# కాళేశ్వరంపై రగడ

హైదరాబాద్**ఆగస్టు 31 ప్రజావినికిడి**
తెలంగాణ శాసనసభలో కాళేశ్వరం ప్రాజెక్టుపై జరిగిన చర్చ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం చోటుచేసుకుంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. కాళేశ్వరం నివేదికపై చర్చ జరుగుతున్న సమయంలో తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ సభ్యులు ఆరోపించారు. స్పీకర్ మైక్ ఇవ్వకపోవడంతో గంటన్నర పాటు వేచి చూశామని, అయినా అవకాశం రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కొందరు సభ్యులు ఘోష్ కమిషన్ నివేదిక ప్రతులను చించివేసి నిరసన తెలిపారు. సభ లాబీల్లో భారీ సంఖ్యలో మార్షల్స్‌ను మోహరించడంపై కూడా వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనంతరం ప్రతిపక్ష నేత ఛాంబర్‌లో సమావేశమైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ప్రభుత్వ తీరును నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించారు. సభ నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా వారు తమ నిరసనను కొనసాగించారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. సభలో కాగితాలు చించివేయడం సభా సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. కాళేశ్వరం నివేదికలోని వాస్తవాలు ప్రజల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకే బీఆర్ఎస్ ఇలా ప్రవర్తిస్తోందని ఆయన ఆరోపించారు. ప్రతిపక్ష సభ్యులు సభా నియమాలను గౌరవించాలని ఆయన సూచించారు.

## కల్వకుంట్ల కాదు.. కల్వకుండా చేసే కుటుంబం

### బీసీ రిజర్వేషన్లపై చిలువలు, పలువలు చేయొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి

కేసీఆర్‌ది కల్వకుంట్ల కాదు%ొ% ఎవరినీ కల్వకుండా చేసే కుటుంబమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. అందుకే బీసీ బిల్లుకు అడ్డ పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనారిటీలు.. హిందువులు కలవకుండా, బీసీలు.. ఓసీలు కలవకుండా, ఎస్సీలు.. ఎస్టీలు కలవకుండా చూడటమే కల్వకుంట్ల కుటుంబ లక్ష్యమని రేవంత్ ఎద్దేవా చేశారు. ఆదివారం అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యుల విమర్శలపై సీఎం స్పందించారు. బీసీ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదిస్తే కేంద్రం మీద ఒత్తిడి తెచ్చే అవకాశం ఉంటుందన్నారు. బిల్లుపై చర్చకు ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ వచ్చి ఉంటే ఆయన పెద్దరికం నిలిచేదని చెప్పారు. 'తాను చెడ్డ కోతి వనమల్లా చెడగొట్టినట్టు' కేసీఆర్ వ్యవహారం ఉందన్నారు. కేసీఆర్ ఒత్తిడికి లొంగకుండా బిల్లుకు మద్దతు తెలపాలని గంగుల కమలాకర్‌ను కోరారు. రాజకీయ వివాదాలకు తావివ్వకుండా, ఆరోపణలు చేయకుండా మంచి ఉద్దేశంతో తెచ్చిన బిల్లుకు మద్దతివ్వాలని కోరారు. 'బీసీ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవద్దు. ఈ ఒక్క విషయంలోనన్నా కేసీఆర్ ఒత్తిడికి లొంగొద్దు. నువ్వేం వాళ్లకు భయపడకు మిత్రమా. మనం పాత మిత్రులమే కదా. నీకు తెల్వంది ఏముంది. వాళ్లకు ఇష్టం లేదు. వాళ్ల పోకడలు ఎట్లుంటయో నీకు తెల్వదా. నేను చెప్పాల్నా. నాకు వాళ్ల గురించి చానా తెలుసు.. కాబట్టే కర్రు కాల్చి వాత పెట్టి ఇక్కడొచ్చి కూర్చున్నా' అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం బీసీల రిజర్వేషన్లకు గుదిబండగా మారిందని విమర్శించారు. ఆ అడ్డంకులను తొలగించేందుకు ఆర్డినెన్స్ తెచ్చామన్నారు. బీఆర్ఎస్ తెర వెనుక ఉండి దాన్ని ఆమోదం పొందకుండా కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లపై చర్చించేందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వాలంటూ ఐదుసార్లు ప్రధాని మోడీకి లేఖ రాసినా ఆయన స్పందించలేదన్నారు. అందుకే బీసీ రిజర్వేషన్లపై తాము ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తే వివిధ పార్టీలకు చెందిన 100 మంది ఎంపీలు మద్దతు ఇచ్చారు కానీ రాజ్యసభలో బీఆర్ఎస్ ఎంపీలు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదని విమర్శించారు. కడుపులో కావాల్సినంత విషం పెట్టుకుని బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతున్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బీసీ బిల్లుకు ఆమోదం

**స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదం**

**గత బీఆర్ఎస్ ప్రభుత్వ చట్టాలే అడ్డంకిగా మారాయన్న సీఎం రేవంత్**

**కాంగ్రెస్ చిత్తశుద్ధిని ప్రశ్నించిన బీఆర్ఎస్ నేతలు**

**రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్న మార్చి నాటి బిల్లుల ప్రస్తావన**

**రాబోయే ఎన్నికల్లో 42% కోటా అమలు చేస్తామని ప్రభుత్వ హామీ**



హైదరాబాద్**ఆగస్టు 31 ప్రజావినికిడి**
తెలంగాణ స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతులకు (బీసీ) 42 శాతం రిజర్వేషన్లు కల్పించే కీలక సవరణ బిల్లులకు రాష్ట్ర అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది. తీవ్ర వాదోపవాదాల నడుమ తెలంగాణ మున్సిపాలిటీల (మూడవ సవరణ) బిల్లు-2025, తెలంగాణ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు-2025లను సభ వాయిస్ ఓటు ద్వారా ఆమోదించింది. ఈ సందర్భంగా అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీల మధ్య మాటల యుద్ధం నడిచింది.

అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ప్రభుత్వం ఈ రెండు బిల్లులను సభ ముందుకు తెచ్చింది. స్థానిక సంస్థల్లో మొత్తం రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని తొలగించి, బీసీలకు 42 శాతం కోటా కల్పించడమే ఈ బిల్లుల ముఖ్య ఉద్దేశం. చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్ల పెంపునకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన పంచాయతీరాజ్ చట్టం-2018, మున్సిపాలిటీల చట్టం-2019 వల్లే రిజర్వేషన్లు 50 శాతానికి మించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీల సాధికారతకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మరోవైపు బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వానికి నిజాయతీ లేదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ల కోసం మార్చిలో ఆమోదించిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదం పొందడానికి ఢిల్లీకి అఖిలపక్షాన్ని ఎందుకు తీసుకెళ్లలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేత కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ అంశంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటులో ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. ఈ ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. తమ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, కులగణన సర్వే నిర్వహించామని తెలిపారు. ఆ నివేదిక ఆధారంగానే మార్చిలో రెండు బిల్లులను ఆమోదించి గవర్నర్‌కు పంపామని, అవి గత ఐదు నెలలుగా రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. ఈలోగా ఆర్డినెన్స్ తీసుకురావాలని ప్రయత్నిస్తే, ప్రతిపక్షం గవర్నర్‌ను ప్రభావితం చేసి అడ్డుకుందని ఆరోపించారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ కోసం ఐదుసార్లు లేఖలు రాసినా స్పందన లేదని, అపాయింట్‌మెంట్ ఇప్పించేందుకు సాయం చేయాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్‌ను కోరారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు

# చైనాతో స్నేహమా?..

(మొదటి పేజీ తరువాయి)
చైనా పట్ల మోదీ సర్కార్ అనుసరిస్తున్న మెతక వైఖరిని ఎండగడుతూ, దేశ భద్రత విషయంలో రాజీ పడుతున్నారంటూ తీవ్ర ఆరోపణలు చేసింది. చైనా దూకుడుకు, బెదిరింపులకు తలొగ్గడమే భారత కొత్త భద్రతా విధానమా అని సూటిగా ప్రశ్నించింది. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ జైరాం రమేశ్ 'ఎక్స్' వేదికగా ప్రభుత్వ విధానాలను తప్పుబట్టారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయలో 20 మంది భారత సైనికులు ప్రాణత్యాగం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఆ త్యాగాలను విస్మరించి చైనాతో రాజీకి ప్రయత్నించడం దారుణమని విమర్శించారు. "చైనా దురాక్రమణను గుర్తించడానికి బదులుగా, ప్రధాని మోదీ వారికి క్లీన్ చిట్ ఇచ్చారు" అని ఆయన ఆరోపించారు. సరిహద్దుల్లో యథాతథ స్థితిని పూర్తిగా పునరుద్ధరించాలని ఆర్మీ చీఫ్ కోరుతున్నప్పటికీ, ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోకుండా చైనాతో సయోధ్యకు మొగ్గుచూపడం వారి దురాక్రమణను చట్టబద్ధం చేయడమేనని అన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌తో చైనా కుమ్మక్కైన తీరును మన ఆర్మీ డిప్యూటీ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ జూలై 4న స్పష్టంగా వివరించారని జైరాం రమేశ్ గుర్తుచేశారు. "ఈ అపవిత్ర పొత్తుపై స్పందించాల్సింది పోయి, మోదీ ప్రభుత్వం దానిని మౌనంగా అంగీకరించి ఇప్పుడు చైనాకు రాచమర్యాదలు చేస్తోంది" అని ఆయన ఆక్షేపించారు. దేశీయంగా చైనా ఉత్పత్తుల డంపింగ్ విపరీతంగా పెరిగిపోయిందని, దీనివల్ల దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (%మీూవీజు%) తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యార్లంగ్ త్సాంగ్పో (బ్రహ్మపుత్ర) నదిపై చైనా నిర్మిస్తున్న భారీ హైడల్ ప్రాజెక్టు వల్ల ఈశాన్య రాష్ట్రాలకు తీవ్ర ముప్పు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఆ విషయంపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. కాగా, ఇరు దేశాల మధ్య ఆర్థిక పురోగతి కోసం స్థిరమైన, స్నేహపూర్వక సంబంధాలను నిర్మించుకోవాలని మోదీ, జిన్‌పింగ్ తమ భేటీలో నిర్ణయించుకున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

# ఇంటింటికీ స్మార్ట్ రేషన్ కార్డులు.

(మొదటి పేజీ తరువాయి)
ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15వ తేదీలోగా ప్రతి ఇంటికీ స్మార్ట్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్డుల ద్వారా రాష్ట్రంలోని సుమారు నాలుగు కోట్ల మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని ఆయన వివరించారు. గుంటూరు జిల్లాలో 5.85 లక్షల మందికి, ఒక్క తెనాలి నియోజకవర్గంలోనే 83 వేల మందికి ఈ కార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. క్యూఆర్ కోడ్ సౌకర్యంతో కూడిన ఈ కార్డును స్కాన్ చేయడం ద్వారా లబ్ధిదారుడు సరుకులు తీసుకున్న వివరాలు వెంటనే ప్రభుత్వానికి చేరుతాయని, దీనివల్ల పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. పోర్టబులిటీ విధానం ద్వారా రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ తీసుకునే వెసులుబాటు కల్పించామని గుర్తుచేశారు.

ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని మనోహర్ తెలిపారు. దీపం-2 పథకం కింద మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల హామీని నిలబెట్టుకుంటున్నామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా పార్టీలకు అతీతంగా పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఆయన కోరారు. రేషన్ పంపిణీకి సంబంధించి ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నంబర్ 1967కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో స్మార్ట్ రేషన్ కార్డులను అమలు చేయడం గర్వకారణమన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. రూ.4 వేల పెన్షన్, తల్లికి వందనం కింద రూ.10 వేల కోట్లు, అన్నదాత సుఖీభవ ద్వారా రూ.3,175 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని అన్నారు. అమరావతి, పోలవరం పనులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించామని చెప్పారు. ఎన్నికల ముందు నందివెలుగు గ్రామానికి రావడానికి రోడ్లు అధ్వానంగా ఉండేవని, ఇప్పుడు తాము వేసిన రోడ్లతో అభివృద్ధి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

## మంత్రి నారా లోకేశ్ కు మరో అరుదైన గౌరవం

(మొదటి పేజీ తరువాయి)
మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో ఏపీ నాయకత్వాన్ని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రశంసించింది. ఈ మేరకు స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావాలని మంత్రి నారా లోకేశ్ ను కోరింది. గత 20 ఏళ్లలో భారత్ కు చెందిన ప్రముఖ రాజకీయ నాయకులు ఈ కార్యక్రమం ద్వారా ఆస్ట్రేలియాలో పర్యటించారని పేర్కొంది. 2001లో ప్రస్తుత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా ఇందులో పాల్గొన్నారని వెల్లడించింది.

స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్ లో భాగస్వామ్యం కావడం ద్వారా ఆస్ట్రేలియాలోని కీలక రాజకీయ నేతలు, విద్యారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, ప్రవాస భారతీయులతో సమావేశమయ్యే అవకాశం ఏర్పడుతుంది. తద్వారా ఏపీ అభివృద్ధి ప్రాధాన్యతలు.. ముఖ్యంగా విద్యారంగం, నైపుణ్యాలు, పెట్టుబడులు, ఆక్వాకల్చర్, మౌలిక వసతులపై ఆస్ట్రేలియాతో చర్చించేందుకు ఈ పర్యటన దోహదం చేస్తుంది.

## జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి ఫోన్... నో చెప్పిన జగన్

ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పరిణామాలు వేగవంతమయ్యాయి. ఇండియా కూటమి తరపున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా బరిలో ఉన్న జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఫోన్ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ఆయన జగన్‌ను కోరారు. జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అభ్యర్థనకు జగన్ సున్నితంగా బదులిచ్చారు. ఇండియా కూటమి తమ అభ్యర్థిని ప్రకటించకముందే ఎన్డీయే నాయకులు తనను సంప్రదించారని, వారికి మద్దతు ఇస్తామని మాట ఇచ్చామని జగన్ వివరించారు. ఈ కారణంగా ఇప్పుడు మీకు (సుదర్శన్ రెడ్డికి) మద్దతు ఇవ్వలేకపోతున్నామని స్పష్టం చేశారు. అయితే, న్యాయమూర్తిగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి దేశానికి, ప్రజలకు అందించిన సేవలు ఎనలేనివని, ఆయనపై తనకు వ్యక్తిగతంగా అపారమైన గౌరవం ఉందని జగన్ పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో తన నిర్ణయాన్ని మరోవిధంగా భావించవద్దని జగన్ విజ్ఞప్తి చేశారు.

# ఏపీ ఇంటర్ పరీక్షల విధానంలో భారీ మార్పులు..

ఏటా మార్చిలో నిర్వహించే పబ్లిక్ పరీక్షలను ఈసారి నెల ముందుగానే, అంటే ఫిబ్రవరిలోనే నిర్వహించాలని ఏపీ ఇంటర్మీడియట్ విద్యామండలి నిర్ణయించింది. సీబీఎస్ఈ పరీక్షల షెడ్యూల్‌కు అనుగుణంగా ఈ మార్పు చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల పరీక్షలు త్వరగా ముగించి, ఏప్రిల్‌లో తరగతులు నిర్వహించేందుకు వీలవుతుందని బోర్డు భావిస్తోంది. పరీక్షల నిర్వహణ విధానంలోనూ బోర్డు కీలక సంస్కరణలు చేపట్టింది. ఈ కొత్త విధానం ప్రకారం విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు రోజుకు ఒకే సబ్జెక్టుకు పరీక్ష పెట్టాలని నిర్ణయించారు. మొదట సైన్స్ గ్రూపు సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహిస్తారు. సైన్స్ పరీక్షలు పూర్తయ్యాక భాషా సబ్జెక్టులకు, ఆ తర్వాత ఆర్ట్స్ గ్రూపు పరీక్షలు జరుగుతాయి. ముఖ్యంగా ఈ ఏడాది కొత్తగా 'ఎంబైపీసీ' గ్రూపును ప్రవేశపెట్టడంతో పాటు విద్యార్థులు తమకు నచ్చిన సబ్జెక్టులను ఎంచుకునే వెసులుబాటు కల్పించారు. దీనివల్ల ఒకే విద్యార్థికి వేర్వేరు గ్రూపుల సబ్జెక్టులు ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఒకే రోజు రెండు పరీక్షలు రాయడం సాధ్యం కాదు కాబట్టే రోజుకు ఒకే పరీక్ష విధానాన్ని తీసుకొచ్చారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో పలు సంస్కరణలను కూడా అమలు చేస్తున్నారు. సిలబస్‌ను పూర్తిగా ఎన్‌సీఈఆర్టీకి అనుగుణంగా మార్చారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులకు 85 మార్కులకు రాతపరీక్ష నిర్వహించి, మిగతా మార్కులను రెండో ఏడాది ప్రాక్టికల్స్‌కు కేటాయించనున్నారు. బయాలజీలో వృక్షశాస్త్రానికి 43, జంతుశాస్త్రానికి 42 మార్కులు ఉంటాయి. అన్ని పేపర్లలోనూ కొత్తగా ఒక మార్కు ప్రశ్నలను చేర్చారు. అయితే, ప్రాక్టికల్ పరీక్షలను థియరీ పరీక్షలకు ముందు జనవరి చివర్లో నిర్వహించాలా లేక థియరీ పరీక్షల తర్వాత పెట్టాలా అనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక


సోమవారం 1 సెప్టెంబర్ 2025

## విఘ్నేశ్వరుని కరుణాకటాక్షం అందరిపై ఉండాలి

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### పలు కాలనీలలో పూజా కార్యక్రమలకు హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** విఘ్నేశ్వరుని కరుణాకటాక్షం అందరిపై ఉండాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని నెహ్రూ కాలనీ క్రిస్టియన్ కాలనీ,కేశంపేట రోడ్డు,రతన్ కాలనీలలో వినాయక మండపాలలో పూజ మరియు అన్నదాన కార్యక్రమాలలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో రిపోర్టర్లు ఆంజనేయులు గౌడ్,చందు గౌడ్,లడ్డు కాజాఫాషా,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్, మాజీ ఎంపిటిసి కాట్న మాధవి రవీందర్, నాయకులు నక్కల వెంకటేష్, సలీం,మారుతి గౌడ్, సంతోష్ యాదవ్,జంగరాజ్, అల్లాడ శేఖర్,కొమర్రెష్, పూణేష్,నితీష్ భరత్,తదితరులు పాల్గొన్నారు.

## విజయనగర్ కాలనీ 9వ వార్డులో విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడు..

# మళ్లీ రావయ్యా గణనాథ.. మా పూజలు అందుకోవయ్యా..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ హాజిపల్లి వెళ్లే దారిలో పట్టణంలోని 9వ వార్డు విజయనగర్ కాలనీ లోని బాల గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాధుని గత ఐదు రోజులుగా విశేష పూజలు అందుకున్న విఘ్నేశ్వరుడు హిందువులు ఏ కార్యక్రమాన్ని ప్రారంభించినా లేదా పూజలు,నోములు, వ్రతాలు చేసినా ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు లేకుండా అవి కొనసాగాలని తొలి పూజను గణనాధునికే చేస్తారు. ఆ పార్వతీ తనయుడు అనుగ్రహం పొందితే అన్ని కార్యాలు జయమవుతాయని భారతీయుల ప్రగాఢ నమ్మకం. భాద్రపద శుక్లపక్ష చవితి రోజునే వినాయకుడి జననం జరిగిందని, గణాధిపత్యం వచ్చిందనే పలు కథలు ప్రచారంలో ఉన్నాయి. అయితే, విఘ్నాధిపతిగా గణనాథుడు పూజలు అందుకుంటున్నాడు. ఈ విన్నాయక చవితి పండుగను కుల మతా, జాతలకు అతీతంగానూ జరుపుకోవడం మరో విశేషం. ఆదివారం రోజు నిమజ్జనానికి పయనమయ్యాడు. నిమజ్జనం కు ముందు కాలనీవాసులు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అన్నప్రసాద వితరణ చేసి జై బోలో గణేష్ మహారాజ్ అంటూ కాలనీవాసులందరూ నిమజ్జనానికి భక్తి శ్రద్ధలతో చిన్నారుల ఆటపాటలతో కాలనీవాసులంతా బయలుదేరి నిమజ్జనం జరిపారు.

## వినాయక పూజలో పాల్గొన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

### రెడ్డి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతేక పూజలు అన్నదానం





**ప్రజావినికిడి,(షాద్ నగర్):** కొత్తూరు మండలం ఇన్మూల్ నార్వ గ్రామంలో రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజ అలాగే అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఇన్మూల్ నార్వ మాజీ సర్పంచ్ అజయ్ నాయక్, మాజీ ఎంపిటిసి బల్వంత్ రెడ్డి,సేవ సమితి నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,శశిధర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నాయకులు గణేష్,డీలర్ కుమార్, శివ చారి, అజయ్,మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## పలు కాలనీ లో విఘ్నేశ్వరునికి పూజలు చేసిన కంచర్ల శివారెడ్డి



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీ నగర్ నియోజకవర్గంలో పలు కాలనీ లోని వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన తెలంగాణ జాగృతి రాష్ట్ర యువజన అధ్యక్షుడు కంచర్ల శివారెడ్డి తదితరులు ఉన్నారు.

## గణపతికి ఐదవరోజు విశేష పూజలు




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఆగష్టు31,**
డాక్టర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్ శ్రీ శివ సూర్య రామాలయ ప్రాంగణములో ప్రతిష్టించిన గణపతి హెూమము లో అష్ట లక్ష్మి గణపతి హెూమము ఉదయం బ్రాహ్మి ముహూర్త సమయములో అష్ట లక్ష్మి గణపతి హెూమములో కూర్చున్న ప్రధాన కార్యదర్శి వక్కలంక శ్రీనివాస్ రావు ఉపాధ్యక్షుడు వన్నాడీ సునీతా శ్రీనివాస్, విగ్రహాదాతలు సమీల రమేష్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ జిగిని రామమూర్తి, ఉపాధ్యక్షుడు జనార్దనరెడ్డి, దయాకర్,నగేష్, మహిళా మండలి కోశాధికారి నిత్య, కార్యనిర్వాహక కార్యదర్శి సంధ్య తదనంతరం మధ్యాహ్నం 12.30.నిమిషాలకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భక్తులు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీష్, గణేష్,కార్తీక్,నిశి, వెంకట్,శివసాయి, సంజయ్,ఆనంద్, నాగార్జున,ప్రణీత్, సాయికుమార్,నవీన్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు డివిజన్ ల వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొన్న కమల సుధీర్ రెడ్డి





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** వినాయక చవితి పర్వదినం సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సతీమణి శ్రీమతి. కమల సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ నియోజకవర్గ డివిజన్ పరిధిలోని పలు డివిజన్ ల నందు నెలకొల్పిన వినాయకుడి పూజ కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నియోజకవర్గ ప్రజలు ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలను ఎల్లవేళలా సుఖశాంతులతో చూడాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నానని అన్నారు.

## దివ్య తేజ రెసిడెన్సి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి శోభాయాత్ర





**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి ఆగస్టు 31,**
నాగోల్ అరుణోదయ నగర్ రోడ్ నెంబర్ 9 లో గల దివ్య తేజ రెసిడెన్సి ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి నిమజ్జన కార్యక్రమం ఆదివారం నాడు ఎంతో కనుల పండుగగా జరిగింది. ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం కూడా జరిగింది. అపార్ట్మెంట్ వాసులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని డప్పు వాయిద్యాలతో ఆట పాటలతో శోభాయమానంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఈ విధంగానే వినాయక చవితి వేడుకలు జరుపుకుంటామని తెలిపారు. ఆ వినాయకుడి దయవల్ల రానున్న రోజుల్లో ఇంకా ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, మధుసూదన్ గౌడ్, యాదగిరిరావు,రమేష్ గౌడ్,సుధాకర్ రెడ్డి, సాగర్,చలపతి,సూర్య ప్రకాష్, ఆదినారాయణ, ప్రతాప్ రెడ్డి అభిలాష్, రమేష్ కుమార్, మహిళలు,పిల్లలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ ముందస్తుగా హౌస్ అరెస్టు..



**ప్రజావినికిడి,(నాగోల్):**భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడి తల్లిగారిపై బీహార్ లో కాంగ్రెస్ నాయకులు చేసిన అసభ్యకరమైన, అవమానకరమైన వ్యాఖ్యలు ప్రతి భారతీయుని మనసును కలచివేశాయి. ఇటువంటి నిందనీయమైన వ్యాఖ్యలను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచంద్రరావు ఆదేశాల మేరకు ఆదివారం రోజు మా బీజేపీ తరఫున నిరసన కార్యక్రమాలు చేపట్టే క్రమంలో నాగోల్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి చింతల అరుణ సురేందర్ యాదవ్ నివాసంలోనే పోలీసులు ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. ఇదే సమయంలో నాగోల్ డివిజన్ కు చెందిన మా బీజేపీ కార్యకర్తలను కూడా నిద్రలో నుండి లేపి మరీ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని అవమానపరచే దారుణ చర్య.
ప్రజల గొంతుకను అణచివేయాలనే కాంగ్రెస్ ప్రభుత్వం యత్నం ప్రజాస్వామ్య విరుద్ధం. కానీ ప్రజా సమస్యలు, ప్రజాస్వామ్య విలువలు,ప్రధాని గౌరవం కోసం మా పోరాటాన్ని ఎలాంటి అడ్డంకులు,అరెస్టులు ఆపలేవు. ఈ అహంకార కాంగ్రెస్ సర్కారును గద్దె దించడంకాంగ్రెస్ ఎంత దుర్వినియోగం చేసినా,బీజేపీ పోరాటాలు ఆగవు, మరింత బలంగా ముందుకు సాగుతాయి.

## పలు కాలనీలలో విఘ్నేశ్వరునికి పూజలు చేసిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోనిసాగర్ హౌసింగ్ కాంప్లెక్స్ ఫేస్ 1 మెడికల్ అండ్ హెల్త్ కాలనీశాతవాహన నగర్ స్నేహమై నగర్ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ గాంధీ పార్క్బాలాజీ నగర్ టీచర్స్ కాలనీ ఫేస్ 3సత్యసాగర్ కాలనీ వెంకటేశ్వర కాలనీగాయత్రి నగర్ శాతవాహన కాలనీ వెంకటేశ్వర కాలనీవిజయపురి కాలనీ ఫేస్ 2ఎస్ కె డి నగర్ అనంత వేణి నగర్ మైల్ స్టోన్విల్లాస్ లో నెలకొల్పిన మహా గణనాధుని



విగ్రహాలను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ గణనాథుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది అనంతరం కాలనీలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి,డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

# షాద్ నగర్ స్థిరాస్తి వ్యాపారంలో

# అద్భుతాలు సృష్టించాలి..

## ప్రముఖ సినీనటి రాశి

## శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్ ను ప్రారంభించిన సినీ నటి రాశి..

## శ్రీ లక్ష్మీ బాలాజీ నిర్వాహకులకు అభినందనలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు అత్యంత దగ్గరలో అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో వెంచర్ల నిర్వహణ చాలా బాగుందని సినీనటి రాశి అన్నారు. పట్టణంలోని చౌదమ్మ గుట్ట సమీపంలో శ్రీ లక్ష్మీ బాలాజీ వెంచర్ ను ఆదివారం నటి రాశి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,వెంచర్ నిర్వహణ చాలా బాగుందని,కొనుగోలు ఆదరణ పొందేలా నిర్వాహకులు సౌలభ్యాన్ని కల్పించాలని ఆమె సూచించారు. అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ లాంటి పట్టణాలలో ప్లాట్లను కొనుగోలు చేస్తే భవిష్యత్తులో మంచి లాభాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఇక్కడి వారికి అందుబాటులో అన్ని సదుపాయాలతో, ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఈ వెంచర్ ఏర్పాటు అయిందని ఆమె అన్నారు.దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సినీనటి రాశి వస్తున్నట్లు ప్రచారం జరగడంతో చాలామంది వెంచర్ వద్దకు చేరుకున్నారు. ఆమెతో సెల్ఫీలు దిగేందుకు పోటీలు పడ్డారు.జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు ఆమెను ఘనంగా సత్కరించారు. కొనుగోలుదారులకు అందుబాటులో ఉన్న ధరల్లో ప్లాట్లు అందజేస్తున్నామని, నిబంధనలకు అనుగుణంగా ప్లాట్ల రూపకల్పన జరిగిందని ఈ సందర్భంగా వెంచర్ నిర్వాహకులు వెల్లడించారు.46 ఎకరాల్లో 578 ప్లాట్లు ఈ వెంచర్ లో అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు.ఒక్కో ప్లాటు 165 గజాలతో ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు.శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్షిప్ నిర్వాహకులు శ్రీ రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వీరారెడ్డి,విజయ భాస్కర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,ఎల్కుర్తి శ్రీనివాస్, జెమ్ గ్రూప్ మార్కెటింగ్ పార్ట్నర్ పిసి రావు,చంద్రశేఖర్ రెడ్డి,వెంకటేష్ యాదవ్,కిషోర్ తదితరులు పాల్గొన్నారు.ప్లాట్ లకు సంబంధించి పూర్తి వివరాలు తెలుసుకునేందుకు 9989256633 నంబర్ కు సంప్రదించగలరని నిర్వాహకులు పేర్కొన్నారు.



# శివాజీ నగర్ గణేష్ ఉత్సవ సమితి వద్ద అన్న ప్రసాద వితరణ





**ప్రజావినికిడి,(చౌదరిగూడ):**
మండల కేంద్రము లోని శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు
అనంతరం స్థానిక చౌదరిగూడ హనుమాన్ చాలీసా పారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం సాంస్కృతిక కార్యక్రమం కోలాటం అఖండ భజన నిర్వహించారు.
తదనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిన్న జిల్లేడు చౌదరిగూడ మండల కేంద్రము లోని శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లెడు చౌదరి గూడ మండల ప్రజలు పుర ప్రముఖులు వివిధ భజన మండలి భక్తులు యువజన సంఘాల సభ్యులు వ్యాపారస్తులు నాయకులు వినాయక మండపాల నిర్వహకులు యువకులు ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ విమోచన దినోత్సవాన్ని

# అధికారికంగా జరపాలని బీజేపీ డిమాండ్



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో తెలంగాణ విమోచన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో జరిగిన పత్రికా సమావేశంలో ఉత్సవ సమితి ఛైర్మన్ సి.అంజిరెడ్డి ఎమ్మెల్సీ మాట్లాడుతూ,“సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో గర్వదినం. నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాడి అమరవీరుల త్యాగాలతో, 1948లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ధైర్య నిర్ణయంతో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ పోలో వలన నిజాం నిరంకుశ పాలన అంతమైంది.ఆ రోజు తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం లభించింది.మోదీ ప్రభుత్వం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా 2023లో ప్రకటించి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నేతృత్వంలో ఘనంగా నిర్వహిస్తోంది.కానీ మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వం రజాకార్ల మద్దతు కోసం,మజ్లిస్‌ను సంతృప్తి పరచడం కోసం ఆ దినాన్ని అధికారికంగా జరపకుండా తప్పించుకుంది.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే తప్పును కొనసాగిస్తూ,సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా మలచి అమరుల త్యాగాలను అవమానపరుస్తోంది. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వం వెనుదిరిగి సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా జరపాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది” అని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ విమోచన ఉత్సవ సమితి కన్వీనర్ నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,“గుండ్రాంపల్లి పోరాటంలో రజాకారులు 200 మంది వీరులను చంపి భావిలో వేశారు.రజాకార్లకు తలవంచని గ్రామస్థుల ప్రాణత్యాగం తెలంగాణలో బలిదానానికి ప్రతీక. ఈ అమరుల స్మారకార్థం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సెప్టెంబర్ 2న నల్గొండ జిల్లా గుండ్రాంపల్లిలో శ్రద్ధాంజలి ఘటించనున్నారు.కాబట్టి బీజేపీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమర వీరులకు నివాళులర్పించాలి.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న మోసపూరిత వైఖరిని గట్టిగా నిరసించాలి” అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంగప్ప,దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో “మన్ కి బాత్” కార్యక్రమం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పట్టణంలోని శ్రీ కాకతీయ స్కూల్లో పట్టణ అధ్యక్షుడు కోరమోని హరి భూషణ్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సెన్సార్ బోర్డు మెంబర్ చెంది మహేందర్ రెడ్డి హాజరై,కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు దేశ ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడిన సందర్భంగా,మన్ కి బాత్‌లో మూడు ముఖ్యమైన అంశాలను ప్రస్తావించారు.
వరదలు,ప్రకృతి విపత్తులపై ప్రభుత్వ స్పందన ఇంజినీర్స్ డే, సంప్రదాయ కళాకారులకు ప్రోత్సాహంయువతకు విద్యా అవకాశాలు..‘ప్రతిభా సేతు’ఈ మూడు అంశాలపై ప్రధాని మోడీ దేశ ప్రజలకు సందేశం అందించారు.
కార్యక్రమంలో షాద్ నగర్ నియోజకవర్గ ఓబీసీ మోర్చా కన్వీనర్ మాల్చాలం మురళి,ప్రధానకార్యదర్శి జంబుల నర్సిములు,ఉపాధ్యక్షులు రాము,రామకృష్ణ యాదవ్,కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు,ఎస్సి మోర్చా అధ్యక్షులు సురేష్,బూత్ అధ్యక్షులు వెంకటేష్,విట్టల్, రామకృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ ప్రాధాన్యత వహించారు.ఈ కార్యక్రమాన్ని కాకతీయ స్కూల్ లో విజయవంతంగా నిర్వహించారు.

## ఎల్బీనగర్ నవ యువసేన ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ప్రతినిధి,** ఎల్బీనగర్ నవ యువసేన ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం ఘనంగా వినాయక చవితి వేడుకలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇక్కడ లడ్డు కైవసం చేసుకున్న వారికి ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు.1500 మందికి పైగా అనాథనా కార్యక్రమంలో పాల్గొన్నారని అన్నారు. ఆ విగ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరారు. కాలనీవాసులు భక్తిశ్రద్ధతో విఘ్నేశ్వరుని పూజలో పాల్గొంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రామ్మోహన్ ఇందుర్తి, లైటింగ్ దాత మహేందర్ అబ్బూరి, పూజారి రామకృష్ణ, మొగిలిచర్ల స్పాన్సర్, జి నాగయ్య మండపం, ఎన్ చంద్రశేఖర్ అన్నదానం,ఎన్ మదన్మోహన్ పూజా సామాను,శ్రీధర్ గుప్తా, నాగరాజు,ఆశిష్ గుప్త, కమిటీ సభ్యులు మనోజ్,నిఖిల్,ఎస్. మహేష్,శివ,వినయ్, సంజయ్,అక్షయ్, వినయ్ రెడ్డి,అనిల్, శ్రీమంత్,హిమావత్ పవన్,నందు,సాయి తేజ,అజయ్,చరణ్, వరుణ్,అజిత్, శివారెడ్డి,సాయి జగదీశ్వర్,రాజేష్, వారణాసి చారి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ముద్ర సారీస్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమం



**ప్రజావినికిడి,(నాగోల్):ప్రతినిధి**
నాగోల్ డివిజన్ పరిధి మమతా నగర్ రోడ్ నెంబర్ 4బి లోని శ్రీముద్రా శారీస్ వ్యవస్థాపకులు గంగిశెట్టి ఉపేంద్ర ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఎంతో వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా గంగిశెట్టి ఉపేంద్ర మాట్లాడుతూ,గత 3 ఏళ్ల నుండి ఈ నాగోల్ మమత నగర్ లో వినాయక చవితి వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా అన్నదాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. దాదాపుగా ఈరోజు జరిగిన అన్నదాన కార్యక్రమంలో 2500 మందికి పైగా భక్తులు కాలనీవాసులు పాల్గొన్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నిరుపేదలకు అనాథలకు శ్రీ ముద్రా సారీస్ అండగా ఉంటుందని ప్రజలకు రిటైల్లో నాణ్యత గల బట్టలను విక్రయిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఆ విఘ్నేశ్వరుడు దయవల్ల ప్రజలందరూ బాగుండాలని ఆకాంక్షించారు.

## విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రజల అందరిపై ఉండాలి:సిఐ సైది రెడ్డి..



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**భక్తుల కోరిన కోర్కెలు తీర్చే మహిమగల దేవుడు గణనాథుడు అని సరూర్ నగర్ సిఐ సైదిరెడ్డి అన్నారు. ఆదివారం సరూర్ నగర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీ రోడ్డు నంబర్ 5లో ప్రముఖ వ్యాపార వేత్త సోమ వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా నిర్వహించారు.సిఐ ముఖ్య అతిథిగా హాజరై గణనాథునికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం సైదిరెడ్డి ని ఘనంగా శాలువా తో సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగోల్ సీఐ ఎస్ఐ హాజరు..



**ప్రజావినికిడి,(నాగోల్):**హనుమాన్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వై చంద్ర శేఖర్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో వినాయక పూజ అనంతరం అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు.ఈ అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిననాగోల్ సిఐఎండీ మక్బూల్ జానీ,ఎస్ఐ పీ దశరథ్ హాజరయ్యారు. సందర్భంగా సిఐమక్బూల్ జానీ ఎస్సై దశరథ కు చంద్రశేఖర్ వారికి శుభాకాంక్షలు తెలిపి శాలువతో సన్మానించి శుభాభివందనాలు తెలిపారు.నాగోల్ శాంతి భద్రతలకు మీరు చేస్తున్న కృషిని అభినందిస్తున్నాననిచంద్రశేఖర్ అన్నారు.

# ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**షాద్ నగర్ లో లోటస్ ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తక్కువ ధరతో ఖరీదైన వైద్యం అందించే విధంగా కృషి చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సూచించారు.ఆదివారం పట్టణంలో లోటస్ ప్రైవేటు ఆసుపత్రికి డాక్టర్ ప్రతాప్ కుమార్ డాక్టర్ అరవింద మాచర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రారంభం అనంతరం పూజారి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను వారు గౌరవంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యం లభిస్తున్నప్పటికీ అది పేద ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంటుందని అన్నారు. ప్రతి రోగానికి పరీక్షలన్నీ నమ్మకుండా కొన్ని అనుభవపూర్వకంగా వైద్యం అందించాల్సి ఉంటుందని ప్రజలకు డబ్బులు వృధా చేయకుండా నాణ్యమైన వైద్యాన్ని అందిస్తే ఆసుపత్రులు విజయవంతంగా కొనసాగుతాయని ఎమ్మెల్యే శంకర్ సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగారం సుదర్శన్,మంగ మధు తదితరులు పాల్గొన్నారు.

# కేశబోయిన శ్రీధర్ హౌస్ అరెస్ట్..



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్) :** బీహార్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తల్లిపై కాంగ్రెస్ నాయకులు చేసిన అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా రాహుల్ గాంధీ దిష్టిబొమ్మల దహనం కార్యక్రమం చేపట్టింది. ఈ మేరకు నిరసనలో పాల్గొనకుండా హైదరాబాద్ సెంట్రల్ బీజేపీ ఓబీసీ మోర్చా జనరల్ సెక్రటరీ కేశబోయిన శ్రీధర్ ను నారాయణగూడ పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అడ్డుకోవడం ఖండనీయమైనదని శ్రీధర్ అన్నారు.

# వరద బాధితులకు బీజేపీ అండ

**ఎంపీ నిధుల నుంచి రూ.80 లక్షలు సాయం..**

**17న హైదరాబాద్ లిబరేషన్ డే పరేడ్ గ్రౌండ్‌లో వేడుక**

**హాజరుకానున్న రాజ్‌నాథ్: కిషన్‌రెడ్డి**



హైదరాబాద్‌ఆగస్టు 31 : రాష్ట్రంలో భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో ఆరుగురు బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ.10 లక్షల చొప్పున రూ.80 లక్షలు కేటాయించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు తెలిపారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిందని విమర్శించారు. తమ ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి సహాయక చర్యల కోసం నిధులను కేటాయించడం ప్రశంసనీయమని అన్నారు. వర్షాలతో నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలంటూ రాంచందర్‌రావు ఇచ్చిన పిలుపు మేరకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సిరిసిల్ల జిల్లా ప్రజలకు రూ.10 లక్షలు అందజేయనున్నట్లు ప్రకటించారు. ఎంపీ లాడ్స్ నిధుల నుండి ఈ మొత్తాన్ని సిరిసిల్ల కలెక్టర్‌కు త్వరలోనే ఇస్తానని పేర్కొన్నారు.

**మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ వ్యాఖ్యలు సరికాదు: కిషన్ రెడ్డి**

ప్రధాని మోదీ తల్లి పట్ల కాంగ్రెస్ నాయకులు, రాహుల్ గాంధీ మానవత్వం లేకుండా మాట్లాడారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అలాంటి నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఆదివారం బోరబండలో మన్‌కీ బాత్ కార్యక్రమాన్ని ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భారతదేశంలో విలీనం కావడానికి సర్దార్ పటేల్ చేసిన కృషిని మోదీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించారని తెలిపారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో హైదరాబాద్ లిబరేషన్ డేను నిర్వహించనున్నామని, ఆ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరవుతారని వెల్లడించారు. అలాగే విశ్వకర్మ దివ్‌సను జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటామని, అదే రోజు ప్రధాని మోదీ పుట్టిన రోజు కూడా కావడంతో తెలంగాణలో 3ముఖ్యమైన కార్యక్రమాలను ఒకే రోజున నిర్వహిస్తామని చెప్పారు. కాగా, ఖైరతాబాద్ మహాగణపతిని ఆదివారం సాయంత్రం కిషన్‌రెడ్డి దర్శించుకున్నారు. ఖైరతాబాద్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆదర్శ్ వంశీకర్ తయారు చేయించిన 26 కిలోల లడ్డూను గణేషుడికి సమర్పించారు.

**రాహుల్ దిష్టిబొమ్మ దహనం**

ప్రధాని మోదీ తల్లిపై కాంగ్రెస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. బిహార్‌లో రాహుల్, ప్రియాంక సమక్షంలోనే కాంగ్రెస్ నేతలు మోదీ తల్లిపై దుర్భాషలాడటం దేశ ప్రజల మనసును కలచివేసిందన్నారు. ఆ వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద మహిళా మోర్చా నేతలు ధర్నా నిర్వహించారు. రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు.

# చేగురులో యూరియా కోసం పడి గాపులు..

**అవసరానికి తగ్గట్టుగా యూరియా సరపర అందించాలని విజ్ఞప్తి..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని చేగురు గ్రామంలో యూరియా కొరత రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తూ,యూరియా కోసం బారులు తీరుతున్నారు. వానాకాలం సాగు ఊపందుకున్న ఈ కీలక సమయంలో ఎరువుల కొరత రైతన్నలను తీవ్రంగా ఇబ్బంది పెడుతోంది.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అరకొరగా సరఫరా అవుతున్న యూరియా కోసం రైతులు ఎగబడుతున్నారు. కానీ అవసరానికి తగిన సరఫరా లేకపోవడం రైతన్నలకు తీవ్ర నిరాశకు గురిచేస్తోంది.



రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తూ..విత్తనాలు వేసి,నీరు వదిలిన మొక్క ఎదిగే దశలో పంట మొలకెత్తడానికి యూరియా అత్యవసరం.కానీ, సరఫరా సరిగ్గా లేకపోతే పంటలు ఎండిపోయి నష్టపోతాయని ,దీంతో దిగుబడి తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మేం కష్టపడి విత్తనాలు వేశాం,నీటిని సమకూర్చాం.ఇప్పుడు యూరియా దొరక్కపోతే,మా శ్రమ అంతా వృధా అవుతుంది.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.గ్రామ రైతులు తమ డిమాండ్లను వెల్లడిస్తూ యూరియా సరఫరా సమృద్ధిగా,సకాలంలో జరిగేలా చూడాలి.ఒకరిద్దరికి మాత్రమే కాకుండా,అందరికీ సమానంగా అందేలా వ్యవస్థీకృత చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించకపోతే, రైతుల ఆందోళనలు తీవ్ర రూపం దాల్చే అవకాశం ఉందని హెచ్చరించారు.ఈ సంక్షోభం రైతుల జీవనాధారాన్ని ప్రశ్నార్థకం చేస్తున్న నేపథ్యంలో,ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని,యూరియా సరఫరాను సమర్థవంతంగా నిర్వహించాలని,రైతుల ఆందోళనలను పరిష్కరించాలని కోరుతున్నారు.లేనిపక్షంలో,ఈ కొరత రైతాంగానికి తీరని నష్టాన్ని మిగిల్చే ప్రమాదం ఉందని ప్రజలు అంటున్నారు.

# వడ్డెరుల ఉమ్మడి పది జిల్లాల సమస్యలపై నివేదిక సమర్పణ

**ప్రజావినికిడి,(పటాన్చెరు):**

ఉమ్మడి పది జిల్లాల వడ్డెరుల సమస్యలపై సమావేశ కార్యక్రమం నిర్వహించారు.సభ అధ్యక్షులుగా ఎత్తరి అంతయ్య అధ్యక్షతన చందానగర్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వడ్డెర సమస్యల నివేదిక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ కు తెలంగాణ రాష్ట్ర వడ్డెర సమస్యల పైన నివేదికను సమర్పించడం జరిగింది.ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ సానుకూలంగా స్పందిస్తూ వడ్డెర సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వడ్డెర సమస్యలు పరిష్కారం ఆయ్యేలా చేస్తానని తెలియజేయడం జరిగింది.వడ్డెర్ల లక్ష్య సాధన సమితి అధ్యక్షులు,ట్రస్ట్ చైర్మన్ జెరిపేటి సత్యనారాయణ రాజు, వడ్డెర సంఘం ముఖ్య సలహాదారులు డాక్టర్ ఓర్సు కృష్ణయ్య, ట్రస్ట్ డైరెక్టర్స్,వడ్డెర సంఘం నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వడ్డెర సమస్యలు పది జిల్లాలు,జంట నగరాల్లో వడ్డెర్లు కులవృత్తి పనులు చేస్తూ జీవిస్తున్నారు. ఇక్కడ జనాభా ఇతర కారణాలవల్ల వృత్తి పనికి ఇబ్బందులు కలుగుతున్నాయి. పనులు దొరకడం లేదు.అందువల్ల జంట నగరాలలో ఖాళీ స్థలాలలో డంపింగ్ చేసుకునే పని చేసుకోవడానికి 50 చోట్ల స్థలాలు కేటాయించారు. పట్టణాలలోని నిరుపేదలు ఉన్నారు. జంట నగరాల్లోని వడ్డెర్లకు గ్రామీణ ఉపాధి హామీ పథకంలాగా పట్టణ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలి. జంట నగరాలలో జెసిబి,కంప్రెసర్ లాంటి నాన్ ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను 24 గంటలు తిరగనివ్వాలి. చలనాలు వేయకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పది జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# టీఎంయూ కార్యకర్తల సమావేశం

**ప్రజా వినికిడి, (నాంపల్లి):**


హైదరాబాద్ లక్డికాపూల్ లోని బి. ఆర్.అంబేద్కర్ రిసోర్స్ సెంటర్ లో ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశం టిఎంయూ జనరల్ సెక్రటరీ ఎం.థామస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కాగా,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.కమలాకర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో థామస్ రెడ్డి మాట్లాడుతూ, కార్మికులకు రావలసిన 2021 వేతన సవరణ ఇవ్వాలని,ఆర్టీసీలో యూనియన్ ల పునరుద్ధరణ వెంటనే చెయ్యాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన విలీన ప్రక్రియపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి హైదరాబాద్, సికింద్రాబాద్ రీజియన్ ల నుండి ముఖ్యనాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సమావేశంలో పని భారంతో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, అపరిష్కృతంగా ఉన్నటువంటి ఆర్థిక సమస్యలు,ఆర్టీసీ పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిరాసక్త వైఖరి,యాజమాన్యం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మిక సమస్యలపై బలమైన పోరాటానికి యూనియన్ స్థాయి కమిటీల నిర్మాణం గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో క్రింద పేర్కొన్న ముఖ్య తీర్మానాలు చేయడం జరిగింది. 1).కార్మిక సమస్యలపై రాష్ట్ర వ్యాప్త పోరాటాలు చేయాలని 2).ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ గా జేఏసీ ఏర్పాటుకు కృషి చేయాలని.3).అన్ని స్థాయి కమిటీలను వెంటనే పునర్నిర్మాణం చేయాలని.4).అన్ని కమిటీలలో పనిచేసే యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని.5).ఆర్టీసీలో థర్డ్ పార్టీ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని. 6). కన్సాల్డేటెడ్ పేరు మీద నియామకాలను ఆపివేయాలని.7). ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు,నిర్వహణ ఆర్టీసీనే చెయ్యాలని. 8).ప్రతినెల సిబ్బంది రిటైర్ అవుతున్నా, నియామకాలు చేపట్టకుండా పెంచిన పని భారాన్ని కార్మిక చట్టాల ప్రకారం సవరించాలి. 9). హైదరాబాద్ నుండి కరీంనగర్ కు వర్క్ షాప్ ల తరలింపును తక్షణం విరమించుకోవాలని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కమిటీ ప్రెసిడెంట్ సంపత్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్.సుశీల్ కుమార్, ఆర్ ఎన్. రెడ్డిని జోనల్ కార్యదర్శిగా ఎన్నుకున్నారు.హైదరాబాద్ రీజనల్ కమిటీ శ్రీనివాస్ ప్రెసిడెంట్, శంకర్ నాయక్ రాథోడ్ వర్కింగ్ ప్రెసిడెంట్, రవినాథ్ రీజినల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సికింద్రాబాద్ రీజినల్ కమిటీ గోపు శ్రీనివాస్, ప్రెసిడెంట్ అశోక్ కుమార్ రీజనల్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం ఇకపై అన్ని జిల్లాలలో కమిటీల పునర్నిర్మాణానికి అతి తొందరలో సమావేశాలు నిర్వహించి కమిటీ నియామకాల కోసం వేగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ముఖ్య సలహాదారు బోయపల్లి యాదయ్య, రాష్ట్ర కార్యదర్శులు టీ.రవికుమార్, ఎంహెచ్.అలీ, సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# నిమ్స్‌లో చిన్నారులకు ఉచిత గుండె ఆపరేషన్లు

**నేటి నుంచి 21 వరకు బ్రిటన్ వైద్యులచే నిర్వహణ**

నిమ్స్, ఆగస్టు 31 : పుట్టుకతోనే గుండె సంబంధ వ్యాధులతో బాధపడుతున్న చిన్న పిల్లలకు బ్రిటన్ వైద్యులచే నిమ్స్ ఆసుపత్రిలో ఉచితంగా గుండె ఆపరేషన్లు నిర్వహిస్తున్నట్టు నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి బీరప్ప తెలిపారు. సెప్టెంబరు 1 నుంచి 21 వరకు నిర్వహించే ఈ శిబిరంలో చిన్నారులను పరీక్షిస్తారు. వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన వారికి శస్త్రచికిత్సలు చేస్తారు. ఈ చికిత్సలకు అయ్యే ఖర్చును ఆరోగ్యశ్రీ, సీఎం సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. నిమ్స్ పాత భవనం తొలి అంతస్తు సీటీవీఎస్ కార్యాలయంలో డా. అమరేష్ రావు, డా. ప్రవీణ్, డా. గోపాల్‌లను మంగళ, గురు, శుక్రవారాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు చిన్నారుల తల్లిదండ్రులు సంప్రదించవచ్చని, పేషెంట్ల వారి పూర్వపు రిపోర్టులు, సీటీస్కాన్ రిపోర్టులు వారి వెంట తీసుకురావాలని బీరప్ప ఆదివారం ఒక ప్రకటనలో సూచించారు.



# తూతూ మంత్రంగా అసెంబ్లీ సమావేశాలు రేవంత్ సర్కార్‌పై కేపీ వివేకానంద ధ్వజం



**హైదరాబాద్ :** తూతూ మంత్రంగా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద నిప్పులు చెరిగారు. అసెంబ్లీ సమావేశాలను పక్కనపెట్టి సీఎం కేరళ పర్యటనకు వెళ్లడం.. వారికి బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుందన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కేపీ వివేకానంద మీడియాతో మాట్లాడారు.అసెంబ్లీ సమావేశాల్లో ఏ బిల్లులు పెడతారో స్పష్టత ఇవ్వలేదు. రాష్ట్రంలో వరదలతో, యూరియా కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదిక మీద సాయంత్రం చర్చ ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కాళేశ్వరం మీద చర్చ పెడతామంటున్నారు. ఖర్చుతో కూడుకున్న అసెంబ్లీ సమావేశాలను పట్టించుకోకుండా సీఎం కేరళకు వెళ్లారు. పుస్తక ఆవిష్కరణ కోసం ఫ్లైట్ బుక్ చేసుకొని మరి సీఎం కేరళకు వెళ్లారు అని కేపీ వివేకానంద మండిపడ్డారు.కేసీఆర్ వల్లే బీసీ రిజర్వేషన్ ఆగిపోయిందని నిందలు వేశారు. ఇప్పుడు కాళేశ్వరం మీద నిందలు వేసేందుకు సిద్ధమవుతున్నారు. తూతూ మంత్రంగా సమావేశాలను నడుపుతున్నారు. హైకోర్టు మొట్టి కాయలు వేసిన తరువాతే కాళేశ్వరం కమిషన్ నివేదికను సభ్యులకు ఇచ్చారు. ఇరిగేషన్ మినిస్టర్ వారి మంత్రులకు ఎమ్మెల్యేలకు నిన్న ట్రైనింగ్ ఇచ్చి బీఆర్ఎస్‌ను ఎలా ఎదుర్కోవాలో ట్రైనింగ్ ఇచ్చారు. మాకు మాత్రం 665 పేజీల నివేదికను చూసే సమయం లేకుండా చేశారు. నిన్న రాత్రి వరకు ఎజెండా చెప్పకుండా డిలే చేశారని కేపీ వివేకానంద ఆగ్రహం వ్యక్తం చేశారు.రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వరద కారణంగా ఇబ్బంది పడుతున్నారు. రైతులు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. ఇలాంటి సమయంలో మేమంతా అసెంబ్లీకి వచ్చాము. ఇలాంటి సమయంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రక్కన పెట్టి కేరళ వెళ్ళాడు. డిల్లీలో హై కమాండ్‌కు భజన చేయడం, కుర్చీ కాపాడుకోవడం తప్పా రాష్ట్ర ప్రయోజనాలు అయనకు పట్టడం లేదు. ఏదో ఉదయం వచ్చి బీసీ బిల్లుపై మాట్లాడి.. స్పెషల్ ఫ్లైట్‌లో కేరళ వెళ్ళాడు. ఇప్పటికే తెలంగాణ అప్పుల పాలైందనీ.., ఒక్కో పైసా ఆదా చేస్తూ రాష్ట్రాని కాపాడుతున్నా అన్నాడు. కానీ ఇంత ఖర్చుతో అసెంబ్లీ జరుగుతుంటే అత్యంత ఖర్చు పెట్టి స్పెషల్ ఫ్లైట్‌లో ఎలా వెళ్ళాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం




**తాండూర్ :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తాండూర్ మండల కేంద్రం ఐబీ సెంటర్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనంచేసి నిరసన చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ప్రధానికి ఆయా దేశ అధ్యక్షులు ప్రజలు నీరాజనం పడుతుంటే రాహుల్ గాంధీ దేశ ప్రధానిపై వారి తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.బహిరంగ క్షమాపణ చెప్పక పోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, జిల్లా కార్యదర్శి రామగోని మహీధర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి, పులగం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్, మండల కోశాధికారి రాచర్ల సురేష్, సీనియర్ నాయకులు సిద్ధం మల్లేష్, ఆవుల చందు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు బిగ్ షాక్ కీలక నేత రాజీనామా



**హైదరాబాద్, ఆగస్టు31, :** నాంపల్లి రెడ్డి హిల్స్ డివిజన్ కాంగ్రెస్ తరపున కార్పొరేటర్‌గా పోటీ చేసిన ఆయేషా ఫర్హీన్ (ఆదివారం) రాజకీయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆమె ఇవాళ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామాను కాంగ్రెస్ హై కమాండ్‌కు పంపించారు. దీంతో నాంపల్లి నియోజకవర్గంలో కీలక నేతను కాంగ్రెస్ పార్టీ కోల్పోవాల్సి వచ్చింది. ఆయేషా ఫర్హీన్ మజ్లిస్ పార్టీలోకి వెళ్తున్నట్లు ప్రకటించారు. ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ సమక్షంలో ఆయేషా ఫర్హీన్ ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. అధికారికంగా ఆమె ఎంఐఎంలో చేరారు. ఈ క్రమంలో అసదుద్దీన్ ఓవైసీ ఆయేషా ఫర్హీన్‌ను ఆహ్వానిస్తూ పార్టీ సిద్ధాంతాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయేషా ఫర్హీన్ మాట్లాడుతూ.. “నాకు ప్రజల కోసం పని చేయాలన్న తపన ఉంది. కాంగ్రెస్‌లో ఉన్నప్పటికీ ఆశించిన విధంగా ప్రజా సమస్యలను పరిష్కరించుకునే అవకాశాలు దొరకలేదు. ఎంఐఎం పార్టీ మాత్రమే నిజంగా మైనార్టీలు, బలహీన వర్గాలు, పేదల కోసం నిరంతరం కృషి చేస్తోందని నమ్మకం కలిగింది. అందుకే నేను ఈ నిర్ణయం తీసుకున్నాను” అని ఆయేషా ఫర్హీన్ తెలిపారు.

# ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంలో మార్పు



**ఖైరతాబాద్ :**మహాగణపతి నిమజ్జనం షెడ్యూల్‌లో మార్పు చోటుచేసుకుంది. చంద్రగ్రహణం నేపథ్యంలో ఒక్కరోజు ముందే గణేశ్ నిమజ్జనం చేయాలని ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ నిర్ణయించింది.ముందుగా నిర్ణయించిన దాని ప్రకారం సెప్టెంబర్ 7వ తేదీన మహాగణపతి నిమజ్జనం జరగాల్సి ఉంది. కానీ అదే రోజు చంద్ర గ్రహణం ఉండటంతో నిమజ్జనం ఎప్పుడు చేయాలనే దానిపై ఇటీవల సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ ఒక క్లారిటీ ఇచ్చింది. సెప్టెంబర్ 6వ తేదీనే శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జనం పూర్తి చేయనున్నట్లు ప్రకటించింది. ఈ మార్పును భక్తులు గమనించాలని సూచించింది.ఇదిలా ఉంటే ఖైరతాబాద్‌లో కొలువుదీరిన శ్రీ విశ్వశాంతి మహాశక్తి గణపతిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. సెలవుదినం కావడంతో లక్షలాదిగా తరలివచ్చారు. మింట్ కాంపౌండ్, వార్డు ఆఫీసు, రైల్వే గేటు నుంచి ఏర్పాటు చేసిన క్యూలైన్లు కిక్కిరిసిపోయాయి.. ఖైరతాబాద్ చౌరస్తాలో క్యూలైన్ దాటి జనం క్యూకట్టారు. ట్రాఫిక్‌జామ్‌లు కాకుండా ఉండేందుకు ఇప్పటికే పోలీసులు ప్రత్యేక రూట్ మ్యాప్ విడుదల చేశారు.

# కాంగ్రెస్‌లో అధికారంలో ఉండటానికి బీసీలకు అర్హత లేదా




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ మేరకు బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 42 శాతం రిజర్వేషన్లు మొత్తం బీసీలకు ఇస్తారా..? అందులో 10 శాతం ముస్లింలు లేరా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కానీ ఆది శ్రీనివాస్ వరకు ప్రతిఫలాలు వెళ్ళే పరిస్థితులు కాంగ్రెస్‌లో లేవని కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లు వస్తున్నాయంటే తెలంగాణ బీసీ సమాజం అంత సంబర పడ్డారని గుర్తు చేశారు.దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. 42కు 42 శాతం రిజర్వేషన్లు బీసీలకు ఇస్తున్నామని ప్రభుత్వం ఎందుకు స్పష్టత ఇవ్వలేకపోతుందని నిలదీశారు. ముస్లింలకున్న 4 శాతం రిజర్వేషన్ల నుంచి 6 శాతం పెంచే విధంగా జీవోలో ఎందుకు పొందు పరిచారని ధ్వజమెత్తారు.ఆది శ్రీనివాస్‌కు సీఎం అయ్యే అవకాశాలున్నాయి..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలున్నాయని పాయల్ శంకర్ తెలిపారు. కానీ ఆది శ్రీనివాస్ వరకు ప్రతిఫలాలు వెళ్ళే పరిస్థితులు కాంగ్రెస్‌లో లేవని కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్లు వస్తున్నాయంటే తెలంగాణ బీసీ సమాజం అంత సంబర పడ్డారని గుర్తు చేశారు. బీసీ బిల్లుకు బీజేపీ వ్యతిరేకం కాదు, మతపరంగా ముస్లింలకు కేటాయిస్తున్న 10 శాతం రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం గొప్ప ఆలోచనని కితాబిచ్చారు.కాంగ్రెస్‌లో అధికారంలో ఉండటానికి బీసీలకు అర్హత లేదా..రాజకీయ లబ్ధి కోసం బీజేపీని బద్నాం చేస్తున్న తీరు తెలంగాణ సమాజం చూస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగిస్తూ.. నిలువునా మోసం చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు రెండు స్థానాలు ఇవ్వని కాంగ్రెస్ బీసీల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యమంత్రుల పదవులు మీకు.. అధ్యక్షుల పదవులు మాకా. ? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో బీసీలకు అధికారం లో ఉండటానికి అర్హత లేదా..? అని నిలదీశారు. రాష్ట్రంలో 15 విశ్వవిద్యాలయాలు ఉంటే ఒకటో, రెండో విద్యాలయాలకు మాత్రమే బీసీలు చాన్స్‌లర్లుగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల సంక్షేమంలో అనేక ఆర్థిక పరమైన అంశాలు ముడిపడి ఉన్నాయని పేర్కొన్నారు. ఆర్థికశాఖ మంత్రి బీసీల సమస్యలపై తక్షణమే దృష్టి పెట్టి, పరిష్కరించే విధంగా చూడాలని కోరారు.బీసీ రిజర్వేషన్‌కి బీజేపీ మద్దతు ఇస్తుంది..బీసీ రిజర్వేషన్‌కి బీజేపీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పాయల్ శంకర్ స్పష్టం చేశారు. బీసీలకి ఉన్నని ప్రభుత్వం నివృత్తి చేయాలని కోరారు. కామారెడ్డి డిక్లరేషన్ మీద సభలో చర్చ జరగాలని డిమాండ్ చేశారు. 42% బీసీలకి రిజర్వేషన్ ఇవ్వాల్సిందే అని తేల్చిచెప్పారు. మీ చేతులో ఉన్న అధికారాన్ని పంచి పెట్టడానికి మీకు ఉన్న అభ్యతరం ఏంటి..? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చక ప్రజలకి జరిగిన మేలు ఏంటి..? బీసీలలో ప్రభు త్వానికి నమ్మ కస్తులులేరా.మీమంత్రి వర్గం, కార్పొరేషన్ చైర్మన్ల పదవు లుఎ ంతమంది బీసీలకిఇచ్చార ంఅనిపాయల్ శంకర్ ధ్వజమెత్తారు.

# బీసీల కోసం కేసీఆర్ అనేక పోరాటాలు చేశారు : కేటీఆర్



**హైదరాబాద్ :** బీసీల కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అనేక పోరాటాలు చేశారని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ స్పష్టం చేశారు. శాసనసభలో పంచాయతీ రాజ్ చట్ట సవరణ బిల్లు సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఈ బిల్లుకు సంబంధించి మంత్రి మాటాడుతూ.. రాజకీయ, సామాజిక, ఆర్థికంగా రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అన్నారు.. రాజకీయ అవసరాలకు సంబంధించి మాత్రమే ఈ బిల్లులో ఉంది. ఆర్థికపరమైన అంశాలు బిల్లులో లేవు. బీసీ సబ్ ప్లాన్ త్వరలోనే పెట్టాలి. బీసీ రిజర్వేషన్ బిల్లును న్యాయపరమైన చిక్కుల్లేకుండా శాస్త్రీయంగా చేయాలని గంగుల కమలాకర్ చెప్పారు అని కేటీఆర్ పేర్కొన్నారు.బీసీల గురించి మా పార్టీ కొత్తగా ఈ రోజు మాట్లాడడం లేదు. కేసీఆర్ 2004లో యూపీఏలో భాగస్వామిగా సంవత్సరన్నర కాలం పని చేశారు. 2004 డిసెంబర్ 17న కేసీఆర్ ఉమ్మడి ఏపీ నుంచి బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ప్రతినిధి బృందాన్ని నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ అపాయింట్‌మెంట్ తీసుకుని మాట్లాడారు. 45 నిమిషాలు సమయం ఇస్తే.. ప్రధాని మరింత టైమ్ ఇచ్చి గంటన్నర పాటు మాట్లాడారు. కేంద్ర మంత్రిగా కేసీఆర్ డిమాండ్ చేసిందంటే.. ఆయా రాష్ట్రాల్లో బీసీ వెల్ఫేర్ మినిస్ట్రీ ఉంది.. కేంద్రంలో ఓబీసీ వెల్ఫేర్ మినిస్ట్రీ ఉండాలని కోరారు. అప్పుడు అనుసంధానం చేసుకుని పని చేస్తే బీసీలకు మేలు జరుగుతుందని కోరారు. కేంద్ర మంత్రిగా ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు కేసీఆర్. పార్టీ పెట్టిన కొత్తలోనే బీసీ పాలసీ తీసుకొచ్చారు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు .పార్టీలకతీతంగా తెలంగాణ సిద్ధించింది. 2014లో తొలిసారి.. స్పీకర్‌గా బీసీ నాయకుడు మధుసూదనాచారికి అవకాశం కల్పించారు కేసీఆర్. మండలిలో చైర్మన్‌గా స్వామి గౌడ్‌ను ఎంపిక చేశారు. చరిత్రలో తొలిసారి బలహీన వర్గాలకు చెందిన బీఎస్ ప్రసాద్‌ను అడ్వకేట్ జనరల్ చేశాం. ఇప్పుడు సభలో కేసీఆర్ ప్రతిపక్ష నేతగా ఉన్నారు.. మండలిలో ప్రతిపక్ష నేతగా బీసీ నాయకుడు మధుసూదనాచారి ఉన్నారు. డిప్యూటీ చైర్మన్‌గా బండా ప్రకాశ్ ఉన్నారు. బీసీ బిడ్డలకు పదవులు ఇచ్చి మా నిబద్ధత చాటుకున్నాం అని కేటీఆర్ తెలిపారు.బీసీ రిజర్వేషన్లకు సంబంధించి రెండు సార్లు తీర్మానం చేసి పంపించాం.. ఏకగ్రీవంగా. ఒక తీర్మానం ఏంటంటే జనగణనతో పాటు కుల గణన చేయాలని కోరాం కేసీఆర్ నాయకత్వంలో. అలాగే చట్ట సభల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని మరోక తీర్మానం చేసి పంపించాం అని కేటీఆర్ తెలిపారు.ఉమ్మడి ఏపీలో కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టం తెచ్చారు. 2010లో రాజ్యాంగ ధర్మాసనం తీర్పు ఇచ్చింది 50 శాతానికి రిజర్వేషన్లు మించకూడదు అని. పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేస్తే అది చట్టబద్ధం అవుతుంది. బీసీలకు న్యాయం చేయాలనుకుంటే.. పార్లమెంట్‌లో కాంగ్రెస్, బీజేపీ తలచుకుంటే జరుగుతుంది. 9వ షెడ్యూల్‌లో చేర్చితేనే పరిష్కారం అవుతుంది. ఇది సీఎం, మంత్రులకు తెల్వదు అనుకోవడం లేదు. కానీ ఇరుక్కుపోయారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్‌లో పెట్టినప్పుడు కేంద్రంలో అధికారంలోకి వస్తే చేస్తామని చెప్పేది ఉండే. కానీ ఆరు నెలల్లో చేస్తామని చెప్పారు. దాంతో బీసీ వర్గాల నుంచి ఒత్తిడి పెరిగింది అని కేటీఆర్ పేర్కొన్నారు.బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా సాధిస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, పార్టీ పరంగా, రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాక, ఇవాళ్నేమో బిల్లు తెస్తున్నారు. ఒకటే పార్టీ ఐదు రకాలుగా మాట్లాడితే బీసీలకు అర్థం అవ్వడం లేదా మీ నిజాయితీ చిత్తశుద్ధి. చిత్తశుద్ధి లేని శివపూజ చేస్తూ ప్రతిపక్షం మీద నెపం పెట్టి తప్పించుకుంటామంటే కుదరదు. మేం చిత్తశుద్ధితో రిజర్వేషన్ల కోసం ప్రయత్నించాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ఈవో నియామకం మంత్రి కొండా సురేఖ కార్యాలయం వివరణ



**హైదరాబాద్, ఆగస్టు 31:** వేములవాడ ఈవోగా రమాదేవిని ఎటువంటి ఒత్తిడులు కానీ, ఎవరి అభిష్టం మేరకు కానీ నియమించ లేదని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ కార్యాలయం స్పష్టం చేసింది. వేములవాడ ఈవో నియామకంపై వస్తున్న వార్త కథనాలపై తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కార్యాలయం ఆదివారం వివరణ ఇచ్చింది. సదరు ఈవో రమాదేవిని తొలుత హౌసింగ్ డిపార్టుమెంటుకు పంపాలని ఆదేశాలు రాగా.. సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆమోదం తీసుకొని మళ్లీ ఎండోమెంట్ డిపార్టుమెంటులో ఆమెను కొనసాగించాలని మంత్రి కొండా సురేఖ నిర్ణయించారని పేర్కొంది. ఆ క్రమంలో వేములవాడ ఈవోగా రమాదేవిని నియమిస్తూ.. ఉత్తర్వులు వేములవాడ ఈవోగా రమాదేవి నియామకం ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామాయ్యర్ అభిష్టం మేరకు జరిగిందంటూ ఆగస్టు 31వ తేదీన ఆంగ్ల పత్రిక ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ కార్యాలయం స్పందించింది. కాగా ఈ అంశంలో ఎండోమెంట్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ సొంత నిర్ణయం ఏ మాత్రం లేదని గుర్తించాలని మీడియా మిత్రులకు తెలంగాణ దేవాదాయ మంత్రి కొండ సురేఖ కార్యాలయం వివరణ ఇచ్చింది.అదీకాక.. ఈ రోజు ఆంగ్ల పత్రికలో వెలువడిన కథనం.. కొంత మేర తప్పుడు సమాచారం వ్యాప్తి చేసే విధంగా ఉందని అభిప్రాయపడుతూ.. దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం ఈ మేరకు వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎండోమెంట్స్ ప్రిన్సిపల్ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యార్ ప్రమేయం లేదని.. మంత్రి కొండా సురేఖ ఆదేశాలతోనే ఈవోగా రామాదేవి నియామకం జరిగిందని మంత్రి కార్యాలయం స్పష్టం చేసింది.

# నో ఎల్ఆర్ఎస్. నో కాంగ్రెస్ శాసనసభలో హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్ :** ఈ రాష్ట్రంలో నో ఎల్ఆర్ఎస్.. నో కాంగ్రెస్ అనే పరిస్థితి భవిష్యత్‌లో తప్పకుండా వస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. తెలంగాణలో కొత్త మున్సిపాలిటీల కోసం అసెంబ్లీలో బిల్లును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు.సీఎం వద్దనే మున్సిపాలిటీ శాఖ ఉంది. ప్రభుత్వం ఏర్పడి 22 నెలలు అయింది. మున్సిపాలిటీలు ఎన్ని ఏర్పాటు చేశామన్నది ముఖ్యం కాదు.. ఎంత మేరకు అభివృద్ధి చేశాం అన్నది ముఖ్యం. నిధులు ఇస్తున్నారా లేదా..? అనేది ఆలోచించాలి. ఫాగింగ్‌కు కూడా డబ్బులు లేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో నెల నెల పట్టణ ప్రగతి కింద మున్సిపాలిటీలకు డబ్బులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం వచ్చాక నిధులు ఇవ్వలేదు. ఎన్నికలు జరగలేదని ఫైనాన్స్ కమిషన్ డబ్బులు ఇవ్వడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తుంది.. రక్తమాంసాలు పీలుస్తుంది.. కాంగ్రెస్ వస్తే ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేస్తాం.. నో ఎల్ఆర్ఎస్ నో బీఆర్ఎస్ అన్నారు. ఇవాళ్నేమో బరాబర్ పైసలు కట్టాలని వసూలు చేస్తున్నారు. మరి అదే ప్రజలు నో ఎల్ఆర్ఎస్ నో కాంగ్రెస్ అనే పరిస్థితి వస్తుంది. ఎల్ఆర్ఎస్ జీవో తెచ్చాం.. ఎల్ఆర్ఎస్ ద్వారా వచ్చిన డబ్బుల్లో కొంత మేర ఆ మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించడం జరుగుతుందని జీవోలో చెప్పాం. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వసూలు చేసిన ఎల్ఆర్ఎస్ డబ్బులను మున్సిపాలిటీలకు ఎప్పటి వరకు అందజేస్తారో చెప్పాలి. వచ్చిన డబ్బు ఎంతనో చెప్పాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.పట్టణ ప్రగతి కింద నిధులు ఇవ్వలేదు.. ఫైనాన్స్ కమిషన్ నుంచి డబ్బులు రావడం లేదు. ఎల్ఆర్ఎస్ నిధుల నుంచి డబ్బులు ఇవ్వడం లేదు. రాష్ట్ర నుంచి నయా పైసా లేదు. మరి ఎలా కొనసాగాలి మున్సిపాలిటీలు. ప్రజలు కట్టిన డబ్బును ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ద్వారా వచ్చే డబ్బులను కూడా ఇవ్వడం లేదు. మరి మున్సిపాలిటీలు ఎలా నడవాలి..? పరిస్థితి ఏంటి అనేది ఆలోచించాలి. మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు లేరు. కొత్త మున్సిపాలిటీలకు అనుగుణంగా పోస్టులు మంజూరు చేయండి. ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరుతున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. కేసీఆర్ పటాన్‌చెరు, సంగారెడ్డి, జహీరాబాద్‌కు ఎస్డీఎఫ్ కింద రూ. 50 కోట్లు మంజూరు చేశారు. ఆ డబ్బులన్నీ మీరు రద్దు చేశారు. ఇదేం పద్ధతి అని హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు.

# తెలంగాణ బీజేపీ ఎంపీల సాయం ‘ఎంపీ ల్యాడ్స్’ నిధులు ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పున కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 31:** తెలంగాణ బీజేపీ ఎంపీలు సొంత రాష్ట్రానికి అండగా నిలిచారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద ముంపుతో సతమతమవుతున్న ప్రజలకు తమ వంతు తోడ్పాటునందించారు. రాష్ట్రంలోని బీజేపీకి చెందిన ఆరుగురు ఎంపీలు, ఇద్దరు కేంద్రమంత్రులు తమ ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి ఒక్కొక్కరు రూ. 10 లక్షల చొప్పున కేటాయించారు. ప్రజల కష్టసుఖాల్లో భరోసాగా బిజెపి ఎంపీలు నిలబడ్డారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్ రాంచదర్ రావు అన్నారు. తెలంగాణలో వరద నష్టం రిలీఫ్ చర్యల్లో భాగంగా బిజెపి ఎంపీల ఉదార సాయం ఉపయోగపడుతుందని చెప్పారు.ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి తక్షణ సహాయం అందించినందుకు రాంచందర్ రావు.. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం మా కర్తవ్యం అని ఆయన అన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసిన సందర్భంలో, బిజెపి ఎంపీలు తక్షణమే ముందుకు వచ్చి సహాయక చర్యల కోసం నిధులను కేటాయి ంచడం గమనార్హమని రాంచందర్ రావు చెప్పుకొ చ్చారు.ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడల్లా ముందుండి తోడ్పడుతుందని రాంచందర్ రావు పేర్కొన్నారు. ‘ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ ప్రజా హితం కోసం పనిచేస్తుంది. ప్రజల పక్షాన నిలబడేది బిజెపి మాత్రమే అన్నది మరోసారి రుజువైంది. అని రాంచందర్ రావు అన్నారు. ప్రజల కష్టాల్లో తోడుగా ఉండటం, సహాయక చర్యల్లో పాల్గొనడం భారతీయ జనతా పార్టీ బాధ్యత అని రాంచందర్ రావు చెప్పారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తు కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు.



# 12 బంతుల్లో 11 సిక్సర్లు. ఆకాశమే హద్దుగా రెచ్చిపోయిన చిచ్చరపిడుగు



ఫార్మాట్ ఏదైనా యువ క్రికెటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతూ ప్రకంపనలు సృష్టిస్తున్నారు. బౌలర్లను వణికిస్తూ సిక్సర్ల మోతతో విరుచుకుపడూ ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేస్తున్నారు. తాజాగా కేరళ క్రికెట్ లీగ్ లో సల్మాన్ నిజార్ తనదైన విధ్వంసక బ్యాటింగ్‌తో ఔరా అనిపించాడు. ఎదుర్కొన్న 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదేశాడు. కాలికట్ గ్లోబ్‌స్టార్స్ కెప్టెన్ అయిన సల్మాన్ తమ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఊచకోతను తలపించిన అతడి బ్యాటింగ్ వీడియో నెట్టింట వైరలవుతోంది కాలికట్ గ్లోబ్ స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం కెరీర్లోనే అత్యుత్తమ ఇన్నింగ్స్ ఆడాడు. అదానీ త్రివేండ్రం రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి అంచున నిలిచిన జట్టును గెలిపించాడు. 14వ ఓవర్లో అతడు క్రీజులోకి వచ్చే సరికి కాలికట్ టీమ్ స్కోర్.. 76/4. కీలక వికెట్లు పడిన వేళ సల్మాన్ టాప్ గేర్ ఆటతో చెలరేగాడు. డెత్ ఓవర్లో వీరంగం సృష్టించిన అతడు.. 12 బంతుల్లో 11 సిక్సర్లు బాదాడు.ఐపీఎల్ పేసర్ బసిల్ థంపి వేసిన 19వ ఓవర్లో అతడు వరుసగా ఐదు బంతుల్ని స్టాండ్‌లోకి పంపాడు. ఇన్నింగ్స్ చివరి ఓవర్లో ఆరు బంతుల్ని స్టార్స్ సారథి అయిన సల్మాన్ నిజార్ శనివారం సిక్సర్లుగా మలిచిన అతడు.. ఒక నో బాల్, ఒక వైడ్‌తో కలిపి 40 రన్స్ పిండుకున్నాడు. అతడి అసాధారణమైన బ్యాటింగ్‌తో కాలికట్ గ్లోబ్‌స్టర్స్ నిర్ణీత ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 186 రన్స్ చేసింది. అనంతరం బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి తక్కువ స్కోర్‌కే ప్రత్యర్థిని నిలువరించారు. అదానీ జట్టు బౌలర్లపై ఉప్పెనలా విరుచుకుపడిన సల్మాన్ వచ్చే సీజన్ ఐపీఎల్ వేలంలో భారీ ధర పలకడం ఖాయమనిపిస్తోంది.

# సాత్విక్ జోడీ మళ్లీ సాధించింది




పారిస్: ప్రతిష్ఠాత్మక ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిపలో భారత్‌కు పతకం ఖాయమైంది. డబుల్స్ స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ షెట్టి సెమీఫైనల్‌కు దూసుకుపోయింది. దాంతో మనకు కనీసం కాంస్య పతకం లభించనుంది. శుక్రవారం అర్ధ రాత్రి జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్లో తెలుగు కుర్రాడు సాత్విక్/చిరాగ్ (ముంబై) ద్వయం 21-12, 21-19తో చిరకాల ప్రత్యర్థి, మలేసియాకు చెందిన వరల్డ్ నెం.3 జంట ఆరోన్ చియా/సో వూ యిక్జ్‌జీ షాకిచ్చింది. గత ఏడాది ఇదే మలేసియా జోడీ చేతిలో క్వార్టర్ ఫైనల్ ఓటమితో పారిస్ ఒలింపిక్స్ పతకాన్ని సాత్విక్ జంట మిస్సవడం గమనార్హం. ఈ విజయంతో ఆ పరాజయానికి భారత ద్వయం ప్రతీకారం తీర్చుకుంది. ఇక.. ప్రపంచ తొమ్మిదో ర్యాంకర్ సాత్విక్/చిరాగ్‌కు వరల్డ్ చాంపియన్‌షిపలో ఇది రెండో పతకం కావడం విశేషం. 2022 టోర్నీలో ఈ జోడీ కాంస్య పతకం గెలుచుకుంది. ఈ క్రమంలో పీవీ సింధు (ఓ స్వర్ణం, రెండు రజతాలు, రెండు కాంస్యాలు), సైనా నెహ్వాల్ (ఓ రజతం, ఓ కాంస్యం) తర్వాత ఒకటి కంటే ఎక్కువ ప్రపంచ పతకాలు నెగ్గిన భారత షట్లర్లుగా సాత్విక్, చిరాగ్ రికార్డు సృష్టించారు. అంతేకాదు.. సాత్విక్ ద్వయం సెమీస్ చేరికతో ప్రపంచ చాంపియన్‌షిప్‌లో 2011 నుంచి కనీసం ఒక పతకం గెలుస్తూ వచ్చిన భారత సంప్రదాయాన్ని కొనసాగించి నట్టయింది. సాత్విక్/చిరాగ్ ద్వయం సెమీఫైనల్లో చైనాకు చెందిన 11వ సీడ్ చెన్ బో యాంగ్/లియు యి జంటతో తలపడనుంది. ఇక క్వార్టర్‌ఫైనల్ పోరులో.. .తొలి గేమ్‌లో 4-2 ఆధిక్యంలో నిలిచిన భారత జంట ఆపై 9-3తో ముందుకెళ్లి, విరామానికి 11-5తో నిలిచింది.ఆ తర్వాత మరింత జోరు ప్రదర్శించిన సాత్విక్/చిరాగ్ గేమ్‌ను చేజిక్కించుకుంది.రెండో గేమ్‌లో భారత జోడీకి ఎదురు లేకపోయింది. సాత్విక్ పదునైన సర్వీసలు, చిరాగ్ బ్యాక్‌కోర్ట్ స్మాష్‌లకు రెండుసార్లు ఒలింపిక్ పతక విజేతలైన చియా/సో కుదేలయ్యారు. ఇదే జోరులో భారత జోడీ 17-12తో ఆధిక్యంలోకి దూసుకుపోయింది. చివర్లో 18-19తో మలేసియా జంట పోటీలోకి వచ్చే ప్రయత్నం చేసినా ఒత్తిడి దరిచేరనీయని సాత్విక్/చిరాగ్.. ఆ గేమ్‌తో పాటు మ్యాచ్‌ను కైవసం చేసుకున్నారు. కాగా, పురుషుల డబుల్స్ మరో సెమీఫైనల్లో కొరియాకు చెందిన సియో సంగ్ జె/కిమ్ వోన్ హో ద్వయం 21-13, 21-2తో డెన్మార్క్ జంట కిమ్ ఆస్ట్రప్/స్కారప్ రాస్‌ముసెన్‌పై విజయం తుది పోరుకు అర్హత సాధించింది.

# దెబ్బకి టీ20 అంటే వీళ్ళే గుర్తొస్తారు.



టీ20 క్రికెట్ అంటేనే టీ20 క్రికెట్ అంటేనే ఫోర్లు, సిక్సర్లు, పరుగుల వర్షం. ఈ ఫార్మాట్‌లో బ్యాట్స్‌మెన్?లు బౌండరీల మోత మోగిస్తుంటారు. గత కొద్ది సంవత్సరాలుగా అనేక జట్లు పరుగుల విషయంలో సరికొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. అంతర్జాతీయ టీ20 చరిత్రలో అత్యధిక స్కోరు చేసిన జట్ల గురించి, ఆ రికార్డులకు కారణమైన జట్ల గురించి ఈ వార్తలో తెలుసుకుందాం. ఈ జాబితాలో ఒక జట్టు రెండు సార్లు ఉండగా, మన భారత్ కూడా రెండు సార్లు ఉండడం విశేషం.టీ20 ఇంటర్నేషనల్ చరిత్రలో అత్యధిక స్కోర్లు1. జింబాబ్వే గాంబియా (344/4):2024 అక్టోబర్ 23న నైరోబిలో (రురాకా) జింబాబ్వే, గాంబియాపై టీ20 చరిత్రలో అత్యధిక స్కోరు సాధించింది. కేవలం 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 344 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో వారి రన్ రేట్ 17 కంటే ఎక్కువ. భారీ లక్ష్యం ముందు గాంబియా నిలబడలేకపోయింది, జింబాబ్వే సులభంగా విజయం సాధించింది. ఇది ఇప్పటివరకు టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్కోరుగా నమోదైంది 2. నేపాల్ మంగోలియా (314/3):2023 సెప్టెంబర్ 27న జరిగిన ఆసియా క్రీడలలో నేపాల్ జట్టు మంగోలియాపై చరిత్ర సృష్టించింది. 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 314 పరుగులు చేసింది. కుశాల్ మల్లా, దీపేంద్ర సింగ్ ఐరీల మెరుపు ఇన్నింగ్స్‌లు మంగోలియా బౌలర్లను చిత్తు చేశాయి. దానికి సమాధానంగా, మంగోలియా కేవలం 41 పరుగులకే ఆలౌట్ అయింది. నేపాల్ 273 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇది ఆసియా క్రికెట్ చరిత్రలో అతి పెద్ద విజయం.3. భారత్ %జం% బంగ్లాదేశ్ (297/6):2024 అక్టోబర్ 12న హైదరాబాద్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, బంగ్లాదేశ్‌పై అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. టీమిండియా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 297 పరుగులు చేసింది. భారత బ్యాట్స్‌మెన్?లు నిలకడగా భారీ షాట్లు కొట్టారు. జట్టు రన్ రేట్ దాదాపు 15గా ఉంది. భారత్ ఈ మ్యాచ్‌లో విజయం సాధించి తమ సత్తా చాటింది.4. జింబాబ్వే %జం% సెషల్స్ (286/5):ఈ జాబితాలో జింబాబ్వే పేరు రెండుసార్లు ఉంది. 2024 అక్టోబర్ 19న నైరోబిలో జింబాబ్వే, సెషల్స్‌పై 5 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. వరుసగా రెండు భారీ స్కోర్లు సాధించి, బలహీన జట్లపై తాము ఎంత ప్రమాదకరంగా ఉంటారో నిరూపించింది.5. భారత్ %జం% సౌత్ ఆఫ్రికా (283/1):2024 నవంబర్ 15న జోహన్నెస్‌బర్గ్‌లో భారత్, సౌత్ ఆఫ్రికాపై 1 వికెట్ మాత్రమే కోల్పోయి 283 పరుగులు చేసింది. ఈ ఇన్నింగ్స్‌లో ప్రత్యేకత ఏమిటంటే, ఒక బలమైన జట్టుపై కేవలం ఒక వికెట్ కోల్పోయి ఇన్ని పరుగులు చేయడం. ఇది వారి బ్యాటింగ్ బలం ఎంత గొప్పదో చూపిస్తుంది.

# నేను నిజం మాత్రమే చెప్పాను: లలిత్ మోదీ



ఐపీఎల్2008 సీజన్‌లో కలకలం రేపిన శ్రీశాంత్ -హర్భజన్ సింగ్ వివాదానికి సంబంధించి ఎవ్వరూ ఇప్పటివరకూ చూడని వీడియోను ఐపీఎల్ మాజీ చైర్మన్ లలిత్ మోదీ ఇటీవల విడుదల చేయడం కలకలానికి దారి తీసింది. అయితే, లలిత్ మోదీ తన చర్యను సమర్థించుకున్నారు. శ్రీశాంత్ భార్య భువనేశ్వరి తనపై చేసిన విమర్శలు సబబు కాదని చెప్పే ప్రయత్నం చేశాడు. తాను నిజం మాత్రమే చెప్పానని అన్నారు. హర్భజన్ సింగ్ శ్రీశాంత్‌పై చేయి చేసుకున్న ఈ వీడియోను ఇటీవల మైఖేల్ క్లార్క్ నిర్వహించిన ఓ పాడ్‌కాస్ట్‌లో లలిత్ మోదీ బయటపెట్టారు. దీనిపై మండిపడ్డ శ్రీశాంత్ భార్య భువనేశ్వరి.. పాత గాయాలను ఎందుకు రేపుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు.'ఆమెకు ఎందుకంత కోపమో నాకు అర్థం కావట్లేదు. నాకు ఆ పాడ్‌కాస్ట్‌లో ఓ ప్రశ్న ఎదురైంది. దీనికి సమాధానంగా నిజమే చెప్పాను. గతంలో ఇలాంటి ప్రశ్న నన్నెవరూ అడగలేదు. క్లార్క్ ఈ విషయమై ప్రశ్న అడగగానే నేను సమాధానం ఇచ్చాను' అని లలిత్ మోదీ జాతీయ మీడియాకు తెలిపారు. ఆ వీడియో తన వ్యక్తిగత సెక్యూరిటీ కెమెరా ఫుటేజీ అని లలిత్ మోదీ క్లార్క్‌తో అన్నారు. ఆ సమయంలో బ్రాడ్ కాస్ట్ కెమెరాలు ఆఫ్ చేసి ఉన్నాయని చెప్పారు. 18 ఏళ్లుగా ఈ ఫుటేజీ తన వద్దే ఉందని అన్నారు. ఈ ఘటన తరువాత హర్భజన్ సింగ్‌పై మిగిలిన మ్యాచ్‌లు ఆడకుండా నిషేధం విధించినట్టు తెలిపారు.

# క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లిస్తున్నారా



దేశ జనాభాలో చాలా మందికి సొంత గూడు లేదు. ఆదాయానికి తగ్గట్టు ఏదో ఒక అద్దె ఇల్లే గతి. పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత ఎక్కువ. మంచి ఇల్లు అద్దెకు దొరకడం ఒక సమస్య అయితే, అద్దె చెల్లించడం మరో సమస్య. ఒక్కోసారి సమయానికి జీతం రాదు. లేదా అత్యవసర ఖర్చులు వస్తాయి. అలాంటప్పుడు అప్పు చేసి లేదా క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లించాల్సి వస్తుంది. క్రెడిట్ కార్డుతో అద్దె చెల్లించడంలో కొన్ని లాభాలతో పాటు కొన్ని నష్టాలూ ఉన్నాయి. అవేమిటంటే..లాభాలుజిరివార్డులు, క్యాష్‌బ్యాక్‌లు : క్రెడిట్ కార్డుల ద్వారా జరిపే అన్ని చెల్లింపులకు రివార్డు పాయింట్లు, క్యాష్‌బ్యాక్‌లు లభిస్తాయి. అద్దె చెల్లింపులకూ ఇది వర్తిస్తుంది. ఉదాహరణకు ఒక వ్యక్తి క్రెడిట్ కార్డు ద్వారా తన ఇంటి నెలవారీ అద్దె రూ.30,000 చెల్లిస్తే క్యాష్‌బ్యాక్ రూపంలో ఒక శాతం వరకు (రూ.300) లభిస్తుంది. వెసులుబాటు: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లిస్తే క్రెడిట్ కార్డు కంపెనీకి ఆ మొత్తాన్ని 25 నుంచి 50 రోజుల్లో వడ్డీ లేకుండా చెల్లించవచ్చు. తాత్కాలిక ఆర్థిక ఇబ్బందులతో బాధపడే వారికి ఇది పెద్ద ఊరటక్రెడిట్ స్కోరు: క్రెడిట్ కార్డు ద్వారా చెల్లించిన అద్దె మొత్తాన్ని మళ్లీ సమయానికి క్రెడిట్ కార్డు కంపెనీకి చెల్లించాలి. క్రమం తప్పకుండా ఇలా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్ పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో రుణాలు తీసుకోవాల్సి వస్తే సులభమైన షరతులతో లేదా ఎక్కువ మొత్తాన్ని తక్కువ వడ్డీ రేటుతో అప్పుగా తీసుకునే సౌలభ్యం ఉంటుంది.వెసులుబాటు: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లించడం చాలా సులభం. ఈ చెల్లింపులకు సంబంధించిన డిజిటల్ రికార్డులూ అందుబాటులో ఉంటాయి. భవిష్యత్‌లో ఇంటి యజమానితో లేదా పన్ను అధికారులతో ఏవైనా సమస్యలు ఏర్పడితే సాక్ష్యాలుగానూ ఉపయోగపడతాయి .సమస్యలుఫీజులు: చాలా బ్యాంకులు తమ క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే అద్దె చెల్లింపులపై ఒకటి నుంచి రెండు శాతం వరకు ఫీజుగా వసూలు చేస్తున్నాయి. ఉదాహరణకు ఒక వ్యక్తి తన క్రెడిట్ కార్డు ద్వారా రూ.30,000 అద్దె చెల్లించాడను కుందాం. దీనిపై బ్యాంకు 1.5 శాతం చొప్పున రూ.375 ఫీజుగా వసూలు చేసింది. దీంతో రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ల ద్వారా వచ్చే దానికంటే ఫీజు రూపంలో పోయేదే ఎక్కువవుతుంది. ట్యాక్స్ స్క్రూటినీ: క్రెడిట్ కార్డు ద్వారా అద్దె చెల్లిస్తుంటే, ఆ డిజిటల్ రికార్డులు భద్రంగా ఉంటాయి. ఐటీ రిటర్న్‌లో మీరు పేర్కొన్న ఆదాయానికి, అద్దె చెల్లింపు మధ్య భారీ వ్యత్యాసం ఉన్నా, హెచ్‌ఆర్‌ఏ ఎక్కువగా క్లెయిమ్ చేసినా ఐటీ శాఖకు దొరికిపోతారు. యాజమాని ఆమోదించాలి: చాలా మంది ఇళ్ల యజమానులు క్రెడిట్ కార్డు చెల్లింపులను ఆమోదించరు. నగదు లేదా బ్యాంకు ట్రాన్స్‌ఫర్ అడుగుతుంటారు. అద్దె ఆదాయంపైనే ఆధారపడే యజమానులైతే బ్యాంకు ట్రాన్స్‌ఫర్‌లను కూడా అంగీకరించరు. అంతా నగదు రూపంలోనే చెల్లించమంటారు.అప్పుల ఊబి: గడువు లోగా క్రెడిట్ కార్డు బకాయిలు చెల్లించాలి. లేకపోతే వడ్డీ మీద వడ్డీ చెల్లించలేక అప్పుల ఊబిలో చిక్కుకుపోవాల్సి ఉంటుంది.పై విషయాలన్నిటిని బేరీజు వేసుకున్న తర్వాతే క్రెడిట్ కార్డు చెల్లింపులను ఎంచుకోవాలి. ఇక్కడ ఫీజుల రూపంలో పోయేదానికంటే రివార్డులు, క్యాష్‌బ్యాక్‌ల రూపంలో వచ్చేది ఎక్కువగా ఉండాలి. లేకపోతే క్రెడిట్ కార్డు ద్వారా అద్దెల చెల్లింపు దండగ అని చెప్పక తప్పదు.

# మీ పిల్లల భవిష్యత్తు కోసం అద్భుతమైన స్కీమ్



భారతదేశంలో పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు సురక్షితమైన పొదుపు పథకాలు. ప్రతి నెలా కొంత మొత్తాన్ని ఆదా చేయడం ద్వారా ఇది దీర్ఘకాలిక భద్రతను అందిస్తుంది. మంచి పోస్ట్ ఆఫీస్ పథకంలో పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు మీ పిల్లల భవిష్యత్తు కోసం రూ. 15 లక్షల నిధిని సృష్టించవచ్చు. ఈ మొత్తం భవిష్యత్తులో వారి విద్యా ఖర్చులకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. ఇది పన్ను రహితమైనది కూడా. పెట్టుబడి పెట్టే మొత్తానికి వార్షిక వడ్డీ కూడా లభిస్తుంది.ప్రావిడెంట్ ఫండ్:దీర్ఘకాలిక పెట్టుబడికి ప్రావిడెంట్ ఫండ్ పథకం నమ్మదగిన ఎంపిక. ఇది సురక్షితమైనది మాత్రమే కాదు. మంచి రాబడిని కూడా ఇస్తుంది. ఈ పథకంలో మీరు సంవత్సరానికి కనీసం రూ. 500 నుండి గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో మొత్తం 15 సంవత్సరాలు పెట్టుబడి పెట్టవచ్చు. మీరు ఈ పథకంలో 15 సంవత్సరాలు పెట్టుబడి పెడితే చివరికి మీకు పెద్ద మొత్తం లభిస్తుంది. పిల్లల ఉన్నత విద్య వంటి అవసరాలకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ పథకం సంవత్సరానికి 7.1 శాతం వడ్డీని అందిస్తోంది. ఈ పథకం అదనపు ప్రత్యేక లక్షణం ఏమిటంటే ఇది పన్ను రహితమైనది.మీరు ఈ పథకంలో నెలకు రూ. 2,100 పెట్టుబడి పెడితే మీరు సంవత్సరానికి రూ. 25,200 పెట్టుబడి పెడతారు. మీరు ఈ మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తే 15 సంవత్సరాలలో మొత్తం డిపాజిట్ మొత్తం రూ. 3.75 లక్షలు అవుతుంది. మీరు వార్షిక వడ్డీని 7.1 శాతంగా లెక్కిస్తే చివరకు మీకు మొత్తం రూ. 6.78 లక్షలు లభిస్తాయి. మీ పిల్లలు కళాశాలలో చేరినప్పుడు ఇది చాలా సహాయపడుతుంది.తక్కువ ప్రమాదం: ప్రావిడెంట్ ఫండ్ పథకం అనేది ప్రభుత్వం నిర్వహించే పథకం. అందుకే దీనిలో పెట్టుబడి పెట్టడం పూర్తిగా సురక్షితం. బ్యాంకులా కాకుండా, మీ పెట్టుబడులు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల ప్రభావితం కావు. దీనిలో వచ్చే వడ్డీ, మెచ్యూరిటీ మొత్తం రెండూ ఆదాయపు పన్ను నుండి పూర్తిగా మినహాయించబడ్డాయి. ఇది పొదుపు పరంగా వ్యక్తికి రెట్టింపు ప్రయోజనం లాంటిది. ఒక వైపు సాధారణ పొదుపుల నుండి పెద్ద నిధి సృష్టించబడుతుంది. మరోవైపు పన్ను ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి.ఈ ప్లాన్ ఎందుకు ఉత్తమ ఎంపిక?మీ బిడ్డ పుట్టిన వెంటనే మీరు పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే వారు కళాశాలకు వెళ్లే సమయానికి సరిగ్గా 15 సంవత్సరాలలో మీ చేతుల్లో డబ్బు ఉంటుంది. మీరు వారి కళాశాల ఫీజులను చెల్లించడానికి దీన్ని ఉపయోగించవచ్చు. అలాగే ఈ పథకం స్థిరమైన వడ్డీ రేటును అందిస్తుంది. పెట్టుబడి చాలా సురక్షితం. ఇది పన్ను మినహాయింపును కూడా అందిస్తుంది. తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టే వ్యక్తి పెద్ద లాభం పొందవచ్చు.

# భగ్గుమంటున్న బంగారం ధర తులంపై భారీగా పెరిగిన పసిడి



దేశంలో బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. రోజురోజుకు దూసుకుపోతున్నాయి. తగ్గినట్లే తగ్గి భారీగా పెరుగుతోంది. మన భారతీయ సాంప్రదాయంలో బంగారానికి ప్రత్యేక స్థానముంది. పెళ్లిళ్లు, ఇతర శుభకార్యలలో బంగారం షాపులన్ని మహిళలతో కిటకిటలాడుతుంటాయి. నిన్న ఉదయంతో పోల్చుకుంటే ఈ రోజు అంటే ఆగస్ట్ 31న తులంపై భారీగా పెరిగింది. ఏకంగా 1640 రూపాయలకుపైగా ఎగబాకింది. ప్రస్తుతం దేశంలో బంగారం ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. ఇంకో విషయం ఏంటంటే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు.హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,05,100 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,350 ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.బెంగళూరులో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.

కోల్‌కతాలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,04,950 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.96,200 ఉంది.ఇక వెండి ధర కిలోకు రూ.1,21,000 ఉంది. ఇక హైదరాబాద్, కేరళ, చెన్నై రాష్ట్రాలలో మాత్రం కిలోకు రూ.1,31,000 ఉంది. ఇంటే ఇతర రాష్ట్రాలకంటే 10 వేల రూపాయలు ఎక్కువగా ఉంది.బులియన్ మార్కెట్ నిపుణుల ప్రకారం.. బంగారం ధరల పెరగడానికి అనేక కారణాలు ఉన్నాయంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితి పెరగడం, డాలర్ విలువలో మార్పులు రావడం, అంతర్జాతీయ మార్కెట్లో బంగారం డిమాండ్ అధికంగా ఉండటం ఇవన్నీ ప్రధాన కారణాలు అని చెబుతున్నారు. అంతేకాదు ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భాల్లో చాలా మంది పెట్టుబడిదారులు బంగారం వైపు మళ్లడం వల్ల ధరలు ఇంకా ఎగబాకుతున్నాయి. ఇక రానున్న పండుగ సీజన్‌లో భారత్‌లో బంగారం డిమాండ్ మరింత పెరుగుతుందని అంచనా.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# మరో హారర్ జానర్ చిత్రంలో నేషనల్ క్రష్..

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా దక్షిణాదితోపాటు బాలీవుడ్‌లోనూ బిజీగా ఉంది. ఇటీవలే 'కుబేర' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది బెంగళూరు బ్యూటీ. ఈ దీపావళికి 'థామా' తో అలరించడానికి సిద్ధమవుతోంది. ఆయుష్మాన్ ఖురానాతో ఆమె నటించిన హారర్ లవ్‌స్టోరీ ఇది. అక్టోబరు 21న ప్రేక్షకుల ముందుకురానుంది. తాజా సమచారం ప్రకారం రష్మిక హిట్ హారర్ ఫ్రాంచైజీల చిత్ర విషయంలోనూ రష్మిక పేరు వినిపిస్తోంది.కాంచన' సిరీస్ సినిమాలతో ప్రేక్షకుల్ని మెప్పించిన రాఘవ లారెన్స్.. ప్రస్తుతం 'కాంచన 4' తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే! లారెన్స్ హీరోగా నటిస్తూ.. తెరకెక్కిస్తున్న చిత్రం. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇందులో పూజా హెగ్డే, నోరా ఫతేహి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్నారు. ఇప్పుడు ఈ చిత్రంలో రష్మికను ఓ ప్రత్యేక పాత్ర కోసం చిత్ర బృందం సంప్రదించారని తెలిసింది. ఇప్పటికే చర్చలు కూడా పూర్తయ్యాయట. ప్రస్తుతం రష్మిక నటించిన తెలుగు సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్' కూడా విడుదలకు సిద్ధమవుతుంది.




# ఉస్తాద్ భగత్ సింగ్ నుండి అదిరిపోయే పోస్టర్..
## ఇక జాతర మొదలు

మొన్నటి వరకు రాజకీయాలతో బిజీ బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్ తాను కమిటైన ప్రాజెక్ట్‌లకి బ్రేక్ వేశాడు. ఇటీవల ఒక్కొక్కటి పూర్తి చేస్తూ దూసుకుపోతున్నాడు. హరిహర వీరమల్లు చిత్రం కొద్ది రోజుల క్రితం విడుదల కాగా, ఈ మూవీ అభిమానులని కూడా ఏ మాత్రం అలరించలేకపోయింది. ఇక ఓజీ చిత్రం సెప్టెంబర్ 25న విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆయన ఏ ప్రాజెక్ట్ ప్రకటించినా అది అభిమానులకే కాదు, టాలీవుడ్ మొత్తానికి ఉత్సాహాన్ని కలిగిస్తుందన్న విషయంలో సందేహం లేదు. ఇప్పుడు అదే స్థాయిలో హైప్ తెచ్చుకుంటున్న సినిమా "ఉస్తాద్ భగత్ సింగ్". ఈ చిత్రానికి హరీష్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. ఒకప్పుడు గబ్బర్ సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ హిట్ ఇచ్చిన ఈ కాంబో మళ్లీ కలిసి వస్తుండటంతో అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి. ఫ్యాన్స్ అయితే ఈ సినిమాను ఒక పండుగలా భావిస్తున్నారు. సెప్టెంబర్ 2న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా ఫ్యాన్స్ ముందుగానే పండుగను స్టార్ట్ చేశారు. కటౌట్లు, ఫ్లెక్సీలు, బ్లడ్ డొనేషన్లు, సోషల్ సర్వీస్ కార్యక్రమాలు మొదలైపోయాయి. ఈ వేడుకలో మేకర్స్ కూడా భాగమవుతూ, ఒకటి తర్వాత ఒకటి సర్ప్రైజ్ గిఫ్ట్స్ ఇస్తున్నారు. తాజాగా విడుదల చేసిన ప్రీ-లుక్ పోస్టర్ ఈ జోష్‌కు మరింత బలాన్నిచ్చింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ ఒక సాంగ్ షూట్ లుక్‌లో కనిపించగా, ఆయన వింటేజ్ మాస్ స్టైల్, ఎనర్జీ ఫ్యాన్స్‌ను ఫుల్ ఖుషీ చేసింది.

# దుబాయ్ బిజినెస్‌మెన్ ప్రేమలో ఈ యంగ్ బ్యూటీ ఎలా పడిందంటే..!

టాలీవుడ్ బ్యూటీ నివేదా పేతురాజ్ రీసెంట్‌గా తన ప్రేమ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, దుబాయ్‌కు చెందిన వ్యాపారవేత్త రజిత్ ఇబ్రాన్‌తో రిలేషన్‌లో ఉన్నానని సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. ఈ ప్రకటనా అనంతరం సినీ ప్రముఖులు, అభిమానులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే నివేదా తాజాగా తన ప్రేమాయణంకి సంబంధించిన ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ఐదేళ్ల క్రితం దుబాయ్‌లో నిర్వహించిన ఓ రేసింగ్ ఈవెంట్‌లో రజిత్‌ను మొదటిసారి కలిశాను. మొదట మేము మంచి స్నేహితులుగా ప్రారంభించాము. ఆపై సమయం గడుస్తూ అభిప్రాయాలు కలవడం, మనసులు దగ్గర కావడంతో ప్రేమలో పడిపోయాము.మా రిలేషన్ గురించి చాలా తక్కువ మందికే తెలుసు. ఇండస్ట్రీలో కూడా ఈ విషయం ఎవరికీ తెలియదు. ఇప్పుడు అకస్మాత్తుగా ఈ విషయాన్ని బయటపెట్టడంతో నా మేనేజర్ కూడా షాక్ అయ్యాడు అని చెప్పింది. ఈ ఏడాది అక్టోబర్‌లో మేం ఎంగేజ్‌మెంట్ చేసుకోబోతున్నాం. పెళ్లి జనవరిలో ప్లాన్ చేస్తున్నాం. తుది తేదీ ఇంకా ఫిక్స్ కాలేదు కానీ, పెళ్లి పనులు మొదలుపెట్టేశాం. మా ఇరు కుటుంబాలు ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాయి. మేము సింపుల్‌గా, కుటుంబ సభ్యులు, సన్నిహితుల మధ్య పెళ్లిని జరుపుకుంటాం అని నివేదా వివరించింది.మధురైలో జన్మించి పెరిగిన నివేదా, 'మెంటల్ మదిలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీలో హీరోయిన్‌గా అడుగుపెట్టింది. అనంతరం 'చిత్రలహరి', 'బ్రోచేవారెవరురా', 'అల వైకుంఠపురములో', 'రెడ్', 'పాగల్', 'విరాటపర్వం', 'దాస్ కా ధమ్కీ' వంటి సినిమాల్లో నటించింది. సినిమాల పరంగా టాలెంట్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఆమె చేతిలో కొత్త ప్రాజెక్టులు లేనట్లు తెలుస్తోంది. కార్ రేసింగ్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లోనూ ఆమె ప్రత్యేక ఆసక్తి కలిగి ఉంది. ఇకపై ఆమె వ్యక్తిగత జీవితం కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. పెళ్లి తర్వాత నివేదా సినిమాలు చేస్తుందా లేదా అనేది చూడాలి.




# టాలీవుడ్‌లో దూసుకుపోతున్న మలయాళం సినిమా 'కొత్త లోక'



ఇటీవల థియేటర్లలో విడుదలైన మలయాళ చిత్రం 'కొత్త లోక' తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకోవడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. మలయాళంలో సూపర్ హిట్ అయిన ఈ చిత్రం తెలుగులో కొంత ఆలస్యంగా, పలు సమస్యల మధ్య విడుదలైనప్పటికీ, అద్భుతమైన స్పందన పొందింది. ఈ సినిమాలో కల్యాణి ప్రియదర్శన్ ప్రధాన పాత్రలో నటించగా 'ప్రేమలు' ఫేమ్ నటుడు నస్లెన్ కీలక పాత్రలో మెప్పించారు.వీకెండ్ రావడంతో 'కొత్త లోక' తెలుగులో మంచి ఓపెనింగ్స్ సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. మొదటి రోజు, (శనివారం) తెలుగు రాష్ట్రాల నుంచి ఈ చిత్రం ఒక కోటి రూపాయలకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లు సమాచారం. పెద్దగా ప్రచారం, బజ్ లేకుండానే ఈ స్థాయిలో కలెక్షన్స్ రాబట్టడం విశేషం. ఈ సినిమాకు డామినిక్ అరుణ్ దర్శకత్వం వహించగా, తెలుగులో నాగవంశీ సమర్పణలో విడుదలైంది. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సూపర్ హీరో చిత్రానికి మంచి మార్కులు వేయడంతో, రాబోయే రోజుల్లో మరిన్ని కలెక్షన్స్ సాధించే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.

# 'స్పిరిట్' కోసం ప్రభాస్ సరికొత్త లుక్.. రంగంలోకి ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్.!




టాలీవుడ్ నటుడు, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'ది రాజాసాబ్', 'ఫౌజీ' సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ రెండు సినిమాలను తొందరగా కంప్లీట్ చేసుకుని త్వరలోనే సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్ అనే సినిమా చేయబోతున్నాడు. ఈ చిత్రంలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా.. భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్‌తో కలిసి సంయుక్తంగా తెరకక్కిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రాణే సంగీతం అందిస్తున్నాడు.ఈ చిత్రంలో ప్రభాస్ పవర్ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించబోతుండటంతో అభిమానుల్లో ఈ సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. అయితే ఈ సినిమాలో ప్రభాస్ లుక్స్ ఎలా ఉండబోతున్నాయో అనే ఆసక్తి అందరిలోనూ నెలకొన్న విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ బయటకి వచ్చింది. ఈ సినిమాలో ప్రభాస్ లుక్స్ కోసం ప్రముఖ హెయిర్ స్టైలిస్ట్ ఆలిమ్ హకీమ్ పనిచేయబోతున్నట్లు తెలుస్తుంది. సందీప్ రెడ్డి వంగా గత చిత్రాల హీరోలకు కూడా ఆలిమ్ హకీమ్ లుక్స్ డిజైన్ చేశారు. దీంతో ఈసారి ప్రభాస్‌ను సరికొత్త లుక్‌లో ఎలా చూపిస్తారా అని అభిమానులు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613